17 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా
శనివారం | 03 ఫిబ్రవరి 2024 | పేజీలు 12

## రూ.కోట్లకు ఎమ్మెల్యే టికెట్
# అమ్ముకుంటున్న చంద్రబాబు

- జగన్ నిరుపేదకు టికెట్ ఇచ్చారు.. ఆ సాహసం బాబు చేయగలరా?
- చంద్రబాబు డైరెక్షన్లోనే షర్మిల విమర్శలు



**మడకశిర మేజర్ న్యూస్ :** ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు కోట్లాది రూపాయలకు ఎమ్మెల్యే టికెట్లను అమ్ముకుంటున్నారని రాష్ట్ర , భూగర్భ గనుల శాఖామాత్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విమర్శలు గుప్పించారు. శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవ ర్గంలోని అగలి, రొళ్ళ, గుడిబండ, అమరాపురం, మడకశిరలో శుక్రవారం సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ప్రతిమండల కేంద్రంలో నియోజకవర్గ సమన్వయకర్త ఈర లక్కప్ప ను, ఎంపీ అభ్యర్థి శాంతమ్మను వెంటబెట్టుకొని సమన్వయ కమిటీ సమావేశాలను

మిగతా 3లో



## ఎన్నికల్లో పోటీ చేసేది..
# గెలిచేది నేనే !

- కదిరి నడిబొడ్డున చంద్రబాబు నిలబడి అభ్యర్థిగా ప్రకటించారు
- ఫేక్ న్యూస్ కు ఆందోళన చెందొద్దండి
- 20 సంవత్స రాలుగా తనను నమ్మారు
- పార్టీ కార్యకర్తలు, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయలేదు
- 70 రోజులు ఉన్నాయి.. ఎన్నికలు గెలవడం కోసం ఆలోచన చేయాలి
- అన్ని వర్గాల ప్రజలు మనలను ఆదరిస్తున్నారు
- టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ కంది కుంట వెంకటప్రసాద్

02

**కదిరి, మేజర్ న్యూస్ :** వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేది.. గెలిచేది నేనే నని టిడిపి నియోజక వర్గ ఇన్చార్జ్ కంది కుంట వెంకటప్రసాద్ స్పష్టం చేశారు. శుక్ర వారం పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు కదిరి నడిబొడ్డున నిలబడి టిడిపి అభ్య ర్థిగా కందికుంటను గెలిపించాలని ప్రజ లను కోరిన విషయాన్ని గుర్తు చేశారు. నేటి వరకు ఆ స్పష్టత నాకు, అధినేత పార్టీ కావచ్చు పూర్తిస్థాయిలో ఉందన్నారు. యుద్ధం చేయడంలో ప్రేమను గెలిపించడంలో ఏమి చేసినా తప్పు లేదనేది సిద్ధాతం. మనం ఒకరితో యుద్ధం చేస్తున్నాం ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల యుద్ధానికి తలబడబోతుండం తలపడే ముందు ఈ రకంగా మనపై ఫేక్ న్యూస్‌లు బయటికి వస్తాయని అలాంటి వార్తలు నమ్మవద్దని కార్యకర్తలు, నాయకులకు విజ్ఞప్తి చేశారు. కదిరి నియోజకవర్గ ప్రజలు 20 సంవత్సరాలుగా తనను నమ్మి నారని, పార్టీ కార్యక ర్తలు, ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా

## ఇది అనంతలో ఓ కార్పొరేటర్ బంధువు లీలలు

# తారుమారు కాసు మోర్!!

- పత్రాల మార్పింగ్‌లో ల్యాండ్ మార్క్
- నాడు బికారి నేడు రాయల్‌గా కోటీశ్వరుడు
- స్థానికంగా యాజమానులు లేని స్థలాలే టార్గెట్
- కుప్పలు తిప్పలుగా భూ'భాగోతాలు వెలుగులోకి...

కథనం-1

ఆయన అప్పట్లో ఓ బికారి.. పొట్ట చేత పట్టుకుని అనంతలో ఎన్నో శ్రమ తగ్గ పనులు చేశాడు. గిట్టుబాటు కాలేదట... ఆఖరికి ఓ పత్రికలో పత్రికలు సరఫరా చేసే పని కూడా నిర్వహించాడు. ఆ వృత్తి సమాజంలో గౌరవం తెచ్చింది కానీ, డబ్బు అనుకున్నంత రాకపోయేసరికి భూ " మాయగాడుగా అవతారం ఎత్తాడు. ఇంకేముంది తార్ మార్ కాసు మోర్ అన్నట్లుగా భూ పత్రాల మార్పింగ్‌లో ల్యాండ్ మార్క్‌గా గుర్తింపు తెచ్చుకొని నాటి బికారి నేడు రాయల్ గానే కోటీశ్వరుడు అయిపోయాడు. ఈయన ధన దాహం కారణంగా కుప్పలు తిప్పలుగా చేసిన భూ"భాగోతాలు ఒక్కొక్కటి వెలుగులోకి వస్తున్నాయి. ఇది అంతా అనంతలో ఒక కార్పొరేటర్ బంధువు లీలలని సమాచారం.

**అనంతపురం, మేజర్ న్యూస్**




ఈ సర్వే నంబర్‌లలో కొన్ని భూ"భాగోతాలు అనంతపురం అర్బన్, రూరల్ ప్రాంతంలోని పలు సర్వే నెంబర్లలో ఎన్నో భూ మోసాలు చేశాడని తెలిసింది. మచ్చుకు కొన్ని సర్వే నెంబర్లు... సర్వే నెంబర్ 163 లో ఓ రెండు ప్లాట్లు, సర్వేనెంబర్ 216లో 25 సెంట్లు, నగరంలోని బళ్లారి రోడ్డు వద్ద ఓ 5సెంట్లు, సర్వేనెంబర్ 15లో 10 సెంట్లు, సర్వేనెంబర్ 101 లో 30 సెంట్లు, రాచనపల్లిలోని ఓ ప్రాంతంలో 4.5 సెంట్లు, ఇలా ఒక్కటేంటి ఆ ప్రాంతం ఈ ప్రాంతం కాదు అన్ని ప్రాంతాల్లో కూడా ఇతను చేసిన భూ"మోసాలు, ఆక్రమంగా సంపాదించిన రూ.కోట్ల సొమ్ము ఒక్కొక్కటి బాధితుల రూపంలో వెలుగులోకి వస్తున్నాయి. అలాంటి స్థలాలే టార్గెట్‌గా...బో మోసాల్లో దిట్టా అది విలువైన స్థలం అయితే చాలు... ఆ స్థలానికి సంబంధించిన యాజమాని ఎక్కడ ఉన్నాడో మొదట పసికడతాడు. స్థానికంగా లేదని తెలిసిందా అంతే సంగతి. ఆ భూమి కాజేతకు ఇతగాడు చేసే పనులు ఏంటో మీకు తెలిస్తే నిజంగా ఆశ్చర్యానికి గురి కావాల్సిందే. ఆ పసిగట్టిన స్థలంలో చిన్నపాటి గోతితవ్వి అందులో ఏదో ఒక చనిపోయిన జీవినీ పూడ్చేసి అంతక్రియలు జరిగినట్లుగా అక్కడక్కడ పూలు బొరుగులు చల్లేస్తాడు. ఈ కార్యాన్ని మొత్తం ఫోటో, వీడియోలు తీసి సంబంధిత

మిగతా 2లో

## పెండింగ్ కేసులను త్వరితగతిన
# పరిష్కరించేందుకు చర్యలు

వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:**

ఓటర్ల జాబితాలో తప్పులను సరిదిద్ది ఎలాంటి పెండింగ్ కేసులు లేకుండా తొలగించేందుకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ఎం గౌతమి తెలిపారు.విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి శుక్రవారం ఎన్నికల సన్నద్ధత, ఎలక్టోరల్ రోల్ సమస్యలు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ మరియు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్ లోని వీసీ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, డిఆర్ఓ గాయత్రీ దేవి, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తుది ఓటర్ల జాబితాలో డూప్లికేట్,

మిగతా 3లో

# వృత్తిలో నైపుణ్యతను పెంపొందించుకోవాలి..

- ఫైరింగ్ ప్రాక్టీస్ చేయడం వల్ల ఆత్మవిశ్వాసం పెరుగుతుంది
- తాత్కాలిక ఫైరింగ్ రేంజ్ మైదానాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ..
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు



**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** వృత్తిలో నైపుణ్యతలను పెంపొందించుకోవాలని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ మాధవ్‌రెడ్డి తెలియజేశారు. బుక్కపట్నం మండలంలోని చంద్రాయన పల్లి, పల్లి సమీపంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక ఫైరింగ్ మైదానాన్ని శుక్రవారం ఎస్పీ ఎస్పీ మాధవ్ రెడ్డి ఐపీఎస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు విచ్చేశారు. యాన్యువల్ మొబలైజేషన్ కార్యక్రమంలో భాగంగా తాత్కాలిక ఫైరింగ్ రేంజ్ మైదానంలో అన్ని ఆయుధాలతో ఏ ఆర్, సివిల్ పోలీసులకు ఫైరింగ్ శిక్షణ ఇవ్వడంతో పాటు వాటిపై అవగాహన కల్పించారు. అదేవిధంగా డిఎస్పి సిఐ స్థాయి అధికారులకు కూడా ఫైరింగ్ పై శిక్షణ ఇచ్చారు. ప్రతి ఏడాది మొబలైజేషన్ కార్యక్రమాన్ని నిర్వహించి, సిబ్బందికి ఫైరింగ్, విధులు వంటి వాటిపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందనీ

మిగతా 2లో

# ఎన్నికల్లో పోటీ చేసేది.. గెలిచేది నేనే!

మొదటి పేజీ తరువాయి

పనిచేస్తానని పేర్కొ న్నారు. ఐదవ సారి ఎన్నికల్లో పోటీ చేయ బోతున్నామని, పరిప క్వత చెందినటువంటి అభ్యర్థిగా ఆలోచన చేయాలి. నేను కూడా మిమ్మలను అప్పీల్ చేస్తున్న అభ్యర్థత్వం, ఎన్నికలు, ఎన్నికలు నిర్వహించుకోవడం ఇవన్నీ తనకు వదిలే యాలన్నారు. ఎన్నిక ల్లో గెలవబోతు న్నా మని స్పష్టంగా ఆయన తెలిపారు. అందరిలో కసి ఉంది.. మీలో ఉన్న కసి ఎంత వరకు నడిపించిందని ఇంత దూరం వచ్చాక వెనుక పోయే ప్రసక్తే ఉంటుం దా? అని ఈ విషయా న్ని మీరు ఆలోచన చేసుకోవాలని కార్య కర్తలను ఉద్దేశించి తెలిపారు. టిడిపి అభ్యర్థత్వాన్ని కులాన్ని చూసి ప్రకటించలేదని, ప్రజల్లో బతుకుతు న్నాం అనే విషయాన్ని గుర్తించి చంద్రబాబు నాయుడు కదిరి నగర నడిబొడ్డున ప్రకటించా రన్నారు. 70 రోజులు మన అందరం కూడా కేవలం రాజకీయాలు, ఎన్నికలు, గెలవడం కోసం ఆలోచన చేయా లి తప్ప మరొకటి ఆలోచన చేయకూడద న్నారు. అన్ని వర్గాల ప్రజలు మనలను ఆద రిస్తున్నారని, వ్యతిరే కించిన వర్గాలు కూడా మనమే కరెక్ట్ అని తెలుపుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఏకాగ్రత, పట్టుదల ఊహాలతో ఎన్నికలకు వెళ్దామని తెలిపారు. నైతికంగా మనమే గెలిచామన్నారు. అంతర్గత శత్రువులు భయపడుతున్నారని ఎద్దేవా చేశారు. ఆవేశా లు, ఆందోళనలకు గురి కావలసిన అవ సరం లేదన్నారు. నియోజకవర్గంపై పూర్తిస్థాయిలో పట్టు ఉందని గెలిచిన తర్వా త కూడా ప్రజలు విశ్వా సాన్ని నిలబడదామని తెలిపారు. కార్యకర్తల త్యాగాలను వృధా కానివ్వమని, మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేస్తానన్నారు. పార్టీ నా కష్టాన్ని గుర్తించింది.. అందులో భాగంగా అభ్యర్థిని ప్రకటించిం దన్నారు. పార్టీలో రాజ కీయంగా ఒక స్థాయి ఉందన్నారు. ఎన్నిక లను ఎదుర్కొని గెలు ద్దామని ఈ సందర్భం గా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## ప్రమాదం జరిగేదాకా పట్టించుకోరా?

### సజ్జల వీధిలో కూలడానికి సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభం



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కుందుర్పిలో స్థానిక సజ్జలకాలనీలో ఒక విద్యుత్ స్తంభం పూర్తిగా దెబ్బతిని సిమెంట్ ఊడిపోయి సంవత్సరాల నుండి కేవలం ఇనుప చువ్వల ఆధారంగా దర్శనం ఇస్తుంది. ప్రమాదం జరిగితే కానీ పట్టించుకోని అధికారులకు కాలనీ వాసులు విన్నవించిన ఉపయోగం లేదని, నిత్యం రద్దీగా ఉండే కాలనీలో ఎలాంటి ప్రమాదం జరగముందే విద్యుత్ అధికారులు అప్రమత్తమై విద్యుత్ స్తంభన్ని మార్చాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## బిఈడి విద్యార్థికి రూ.15వేలు ఆర్థిక సాయం చేసిన బద్దేనాయక్



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** బిఈడి పూర్తి చేసి సమయానికి రూ.15వేలు ఫీజు చెల్లించక సర్టిఫికేట్‌లు చేతికి అందు కోలేని సదరు విద్యార్థికి ఇన్ఫినిటీ చారి టబుల్ ట్రస్ట్ చేర్మెన్ బద్దేనాయక్ రూ.15వేల ఆర్థిక సాయంను అందజే శారు. పూర్తి వివరాలు... బ్రహ్మస ముద్రం మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన శామ్యూల్ కుమార్తె జ్ఞాన జ్యోతి తిరుపతి లోని పద్మావతి విశ్వవిద్యాలయం లో 2022వ సంవత్సరంలో బీఈడి కోర్సు పూర్తి చేసింది. అయితే ఆ విద్యార్థిని కోర్స్ పూర్తి చేసిన సమయానికి 15 వేల రూపాయల ఫీజు చెల్లించాల్సి ఉంది. ఫీజు చెల్లించకపోవడంతో ఆ విద్యార్థినికి ఇవ్వాల్సిన సర్టిఫికేట్స్ ఇవ్వకుండా నిలిపి వేశారు, బీఈడి కోర్సేమో పూర్తి చేసింది, కాని సర్టిఫికేట్ చేతికి రాలేదు. ప్రైవేటు విద్యా సంస్థలో పని చేయాలన్నా,ఇటీవల వెలువడిన డిఎస్సీకి అప్లై చేసుకోవాలన్నా సర్టిఫికేట్స్ తప్పని సరి. అయితే దిక్కుతో చని పరిస్థితిలో ఉండి ఇబ్బందులు పడుతున్న ఈ విద్యార్థిని దుస్థితి ఇన్ఫినిటీ చారిట బుల్ ట్రస్ట్ చేర్మెన్ బద్దేనాయక్ దృష్టికి చేరింది. తక్షణమే స్పందించి 15వేల రూపా యలను చెక్ రూపంలో శుక్రవారం అందజేసి నిరుద్యోగి భవిష్యత్తు కు బాసటగా నిలిచారు. సంస్థ వైస్ చేర్మెన్ సురేష్, కోశాధికారి అబ్దుల్ వాహేబ్, సభ్యులు లోకేష్, సాయి నాథ్ తదితరులు చెక్‌ను బాధిత నిరుద్యోగికి అందజేసిన వారిలో ఉన్నారు.

## డ్రిప్ మందు తాగి 24 మేకలు మృతి

### ఉన్న మేకలన్ని చనిపోవటంతో దిక్కు తోచని స్థితిలో కాపరి

### మానవత్వంతో ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** శెట్టూరు మండలం మంగంపల్లి గ్రామానికి చెందిన ఎరిస్వామి కి చెందిన మేకలు రోజు లాగే బయటికి మేత కోసం తోలుకొని వెళ్ళాడు. మేత మేసిన తర్వాత తోటలో మేకలకు నీరు తాపాడు. నీటిలో డ్రిప్ మందు కలిసింది తెలియక నీరు తాపటంతో 24 మేకలు ఒక పొట్టేలు చనిపోయాయి. జీవనాధారంగా ఉన్న మేకలన్ని చనిపోవటంతో ఎరిస్వామి కన్నీరు మున్నీరయ్యాడు. ప్రభుత్వం మానవత్వం తో స్పందించి ఆదు కావాలని కోరుతున్నాడు. సంఘటన స్థలాన్ని వెటర్నరీ డాక్టర్ సాయి సుస్మాంత్ పరిశీలించి రైతుకు రెండు లక్షల రూపాయల దాకా నష్టం కలిగిందని రైతుకు న్యాయం చేసేందుకు ప్రభుత్వానికి రెఫర్ చేస్తానని తెలిపారు.

### ఆమిద్యాలలో కుష్టు వ్యాధి నివారణ పై

# అవగాహన ర్యాలీ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** కుష్టు వ్యాధి నివారణకు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు వైద్యాధికారి డాక్టర్ పావని తెలిపారు. శుక్రవారం రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆమిద్యాలలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కుష్టు వ్యాధి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పావని మాట్లాడుతూ 2024 జనవరి 30 నుంచి 2024 ఫిబ్రవరి 13 వరకు కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కుష్టు వ్యాధి మైకో బ్యాక్తిరిమ్ లేప్రే అనే బ్యాక్టీరియా వలన వస్తుందని, చర్మం, నరాలపై ప్రభావం చూపుతోందని డాక్టర్ పావని చెప్పారు. కుష్టు వ్యాధి మనం చేసుకున్న పాపం వలనో, శాపం ఫలితం తోనో వచ్చేది కాదన్నారు. శరీరంపై స్పర్శ లేని రాగి మచ్చలు ఉంటాయని, ముఖము, చెవులు, వీపు మీద నొప్పిలేని బుడిపెలు, కనురెప్పలు, కనుబొమ్మల వెంట్రుకలు రాలిపోవడం, ముక్కు దూలం అణిగిపోయి ఉండటం లాంటి లక్షణాలు కలిగి ఉంటే కుష్టు వ్యాధి గా భావించి వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ వ్యాధి బహుళ ఔషధ చికిత్స ద్వారా నయం చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. గ్రామంలో కుష్టు వ్యాధి పట్ల అవగాహన ర్యాలీ నిర్వహించి, అనంతరం డాక్టర్ పావని కుష్టు వ్యాధి నివారణకు కృషి చేస్తామని సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నాగ రంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ఎండి షఫీ, హెల్త్ సూపర్వైజర్ శేఖర్, ఎం ఎల్ హెచ్ పి భవాని, ఏఎన్ఎం చాముండేశ్వరి, సి ఓ భగవాన్ దాస్, హెల్త్ అసిస్టెంట్ ముకుంద ర్ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## వృత్తిలో నైపుణ్యతను పెంపొందించుకోవాలి..

మొదటి పేజీ తరువాయి

ఈ శిక్షణ ద్వారా వారి యొక్క విధులను గుర్తు చేయడం జరుగుతుందని, సాధారణ బందోబస్తు నుండి శాంతి భద్రతల పరిరక్షణ విధులు వంటి వాటిలో ఏఆర్ విభాగం కీలకమన్నారు. ఇందులో సిబ్బంది అందరూ పాల్గొనడం సంతోషకరమని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో, సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్, అదనపు ఎస్పీ ఎన్ విష్ణు, ఆర్డిఓ భాగ్యరేఖ, ఆర్ఎస్పీ విజయ్ కుమార్, డీఎస్పీలు వాసుదేవన్, శ్రీనివాసులు, కంజక్షన్, హుస్సేన్ పీరా, ఎస్బి సిఐ రవీంద్రారెడ్డి, సిఐ లు రాగిరి రామయ్య,, రాజా రమేష్, కొండారెడ్డి , హేమంత్ కుమార్, ఆర్ ఐ లు రాజశేఖర్ రెడ్డి టైటాన్స్, నారాయణ, ఎస్సై లు నరసింహులు కృష్ణమూర్తి, సివిల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భూ మాయగాడు.. తారుమారు కాసు మోర్!!

మొదటి పేజీ తరువాయి

స్థల యాజమానికి ఫోన్ ద్వారా విషయం తెలియజేసి ఈ స్థలం ఎవరూ కొనరు నాకు తెలిసిన వారికి అమ్మిస్తానని కారుచౌకగా కాజేయడం ఒకెత్తు అయితే. స్థానికంగా యాజమాని లేని స్థలాన్ని గుర్తించి అదే స్థలానికి మరో రిజిస్ట్రేషన్( డబల్ ) తన అనుచర అధికారులుగా గుర్తింపు ఉన్న వారితో చేయించేసి ( తారుమారు పత్రాలతో ) సొమ్ము చేసుకోవడం లాంటిదే కాకుండా. కొన్నిచోట్ల విలువైన ప్రైవేట్, ప్రభుత్వ భూములు సైతం ఆ రకమైన పత్రాలతో రిజిస్ట్రేషన్ చేయించడంలో ఇతను ఘనపాటి అని తెలి సింది. ఇతగాడి భూ" మోసాలు మరింత అత్యంత విశ్వసనీయ సమాచారంతో పాఠకుల ముందుకు మీ మేజర్ న్యూస్.

## ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరణ



**శింగనమల మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవా రం మండల అభివృద్ధి అధికారిగా బి.వి రమణ బాధ్యతలు స్వీకరించారు. కర్నూల్ జిల్లా విధులు నిర్వహిస్తున్న బి.వి.రమణ బదిలీ పై సింగనమల మండల కేంద్రం కు బాధ్యతలు స్వీకరించారు ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎంపీడీవో నిర్మల కుమారి నీ కడపకు బదిలీ చేశారు.నూతనంగా వచ్చిన ఎంపీడీవో బీవీ రమణ బాధ్యతలు స్వీకరించారు అనంతరం సింగనమల గ్రామ సచివాలయ పంచాయతీ కార్యదర్శి రామాంజనేయులు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కుందుర్పి ఎంపీడీవోగా చంద్రశేఖర్



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** కుందుర్తి మండల నూతన ఎంపీడీవోగా చంద్రశేఖర్ శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న లక్ష్మీనరసింహ వైయస్సార్ జిల్లాకు బదిలీ అయిన సంగతి తెలిసినదే. ఎన్నికల బదిలీల్లో భాగంగా కర్నూల్ జిల్లా కోడుమూరులో పనిచేస్తూ బదిలీపై వచ్చిన చంద్రశేఖర్ కుందుర్పి ఎంపీడీవోగా ఇన్చార్జ్ ఎంపీడీవో శంకర్ నుండి పదవి బాధ్యతలు స్వీకరించారు. నూతన ఎంపీడీవోకు కార్యాలయ సిబ్బంది ఘన స్వాగతం పలికారు.

## ఎంపిడిఓగా శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరణ



**గుత్తి, మేజర్ న్యూస్ :** గుత్తి మండల అభివృద్ధి ఆధికారిగా ఎం శ్రీనివాసులు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహిస్తున్న చిట్రా శ్రీనివాసులం పదవి విరమణతో వెళ్లడంతో నంద్యాల జిల్లా డోన్ యంపిడిఓ గా విధులు నిర్వహిస్తున్న అయన ఉన్నతాధికారులు అదేశాల మెరకు గుత్తి యంపిడిఓగా బాధ్యతలు చేపట్టారు. బాధ్యత చేపట్టిన నూతన యంపిడిఓ కు కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు.

## నూతన ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన జీవీ సుబ్బరాజు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండల కేంద్రంలో నూతన ఎంపీడీవో గా జీవి సుబ్బ రాజు శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రాలయం నియోజకవర్గం కౌతాళం మండలం నుండి ఇక్కడకు బదిలీగా వచ్చానన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారు సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు ఇక్కడ పనిచేస్తున్న రామచంద్ర కడప జిల్లాకు బదిలీగా వెళ్లారని తెలిపారు. నూతన ఎంపీడీవో సుబ్బరాజుకు మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది ఈవో ఆర్ డి మాధవరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ దామోదర్, హౌసింగ్ ఏఈ శివారెడ్డి, పంచాయతీ సెక్రెటరీ గోపాల్, రవి,శంకర్, ఉమదేవి, జగదీష్ శర్వేస్, కొత్తగా వచ్చిన ఎంపీడీవోకి పూలమాలవేసి శాలువాతో సన్మానించారు.

## యాటకల్లు గ్రామంలో తీవ్ర విషాదం..





**శెట్టూరు, మేజర్ న్యూస్ :** శెట్టూరు మండలం యాట కల్లు గ్రామం నందు శుక్రవారం ఇద్దరు తోడు పుట్టిన. అక్క చెల్లెలు ఒకే రోజు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన గ్రామంలో తీవ్ర కలకలం రేపిం ది స్థానికులు తెలిపిన మేరకు యాటకల్లు గ్రామానికి చెందిన. చాకలి నారాయణ స్వామి.కు ఇద్దరూ భార్యలు కలరు. మొదటి భార్య మృతి చెందడంతో. రెండవ భార్య సరస్వతిను 22 సంవత్సరాల క్రితం వివాహం చేసుకున్నారు. మొదటి భార్యకు కుమారుడు మనోజ్. రెండవ భార్య సరస్వతి కి ఇద్దరు కుమార్తెలు కలరు చాకలి రూప (18 ) చాకలి జ్యోతి (20) జిల్లా కేంద్రం అనంతపురం నందు ఒక కళాశాలలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. కొద్దిరోజుల క్రితం గ్రామానికి వచ్చిన. రూపా జ్యోతి. గ్రామంలోని స్వగృహం నందు. ఉండేవారు బయటికి వెళ్లేవారు కాదు. శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటల కు ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆత్మహత్యకు గల కారణాలు కుటుంబ కలహాలు అంటూ గ్రామస్తులు చెప్పుకోవడం గమనార్హం ఇద్దరు అమ్మాయిలు మృతి చెందడానికి గల బలమైన కారణం కేసు నమోదు చేసిన పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది.



## ఘనంగా చౌడేశ్వరి దేవి పంచమజ్యోతుల మహోత్సవం



రాయదుర్గం టౌన్ న్యూస్ : అనంతపురం జిల్లా రాయదుర్గం పట్టణంలోని నేసే పేటలో వెలసిన చౌడేశ్వరి దేవి పంచమ జ్యోతుల శోభాయాత్ర శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రారంభించారు. ముందుగా అమ్మవారికి పంచామృతా, కుంకు మార్చనలు చేపట్టి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి మంగళ నైవేద్యాలు అందించారు. ఉదయం నుంచి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. పంచమ జ్యోతులను తలపై ఎత్తుకొని పురవీధుల్లో అమ్మవారి పాటలు పాడుతూ శోభాయాత్ర నీర్వహించారు. పంచమ జ్యోతుల శోభాయాత్రను తిలకించుటకు ప్రజలు తండోప తండాలుగా తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు.

## చెక్ పోస్టు తనిఖీలలో రూ.35.78 లక్షలు నగదు స్వాధీనం



రాయదుర్గం టౌన్ న్యూస్ : రాయదుర్గం పట్టణ శివారు మొలకాల్మూరు రోడ్డు గాలి మారెమ్మ చెక్పోస్ట్ వద్ద శుక్రవారం ఉదయం పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా రూ. 35,78,000 లు నగదు స్వాధీనం చేసుకున్నారు. ఏలాంటి బిల్లులు లేకపోవడంతో నగదు స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. పోలీసులు పట్టుకున్న నగదు కర్ణాటకలోని చిత్రదుర్గం జిల్లా చెళ్ళకెర పట్టణంలోని వేరుశనగ ఆయిల్ మిల్లుకు చెందినవిగా గుర్తించారు. వైయస్సార్ జిల్లా పొద్దుటూరు కు చెందిన రైతులు వేరుశనగ కాయలను ఆయిల్ మిల్క్ తరలించి కృషిచేసి విక్రయించారు. ఆయిల్ మిల్కు చెందిన వ్యాపారులు పొద్దుటూరులోని రైతులకు పేమెంట్ ఇవ్వడానికి నగదు తీసుకెళ్తుండగా రాయదుర్గం సివిల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆయిల్ మిల్లు వారు జీఎస్టీతో కూడిన బిల్లులు తెచ్చి చూపించడంతో రాయదుర్గం డిప్యూటీ తాసిల్దార్ సురేష్ బాబుకు పోలీసులు నగదును అప్పగించారు.రెవెన్యూ అధికారులు పన్ను చెల్లించిన బిల్లులు తనిఖీల అనంతరం నగదును బాధిత ఆయిల్ మిల్ వారికి తిరిగి అప్పగించారు.

## చెట్టుకు ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య



శెట్టూరు, మేజర్ న్యూస్ : కళ్యాణదుర్గం నియోజకవర్గం పరిధిలో శెట్టూరు మండలం లక్ష్మంపల్లి పంచాయతీ ఏరబోరపల్లి గ్రామంలో చెట్టుకు ఉరి వేసుకుని వడ్డే జై మర్రిస్వామి(28) అనే వ్యక్తి మృతి చెందడం జరిగింది. మృతుడికి భార్య, ఒక కుమార్తె, ఒక కొడుకు కలరు. తన భార్య పుట్టింటికి వెళ్లి తిరిగి రాలేదని దాదాపు మూడు సంవత్సరాలు అయిందని, ఆ బాధతో శుక్రవారం ఉదయాన్నే చెట్టుకు ఉరి వేసుకొని మృతి చెందాడు. పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## మున్సిపల్ రిజర్వుడు స్థలాన్ని పరిరక్షించండి



గుత్తి, మేజర్ న్యూస్ : మునిసిపాలిటి పరిధిలోని అనంతపురం రోడ్డు నందు భారత్ గ్యాస్ సమీపంలో అశా నగర్ లో విలువైన మునిసిపల్ రిజర్వుడు స్థలం అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించాలని అ కాలనీ వాసులు శుక్రవారం మునిసిపల్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. సర్వే నెంబర్ 577/డి2, 578/సి2 5400చ. అడుగుల నందు విలవైన స్థలాన్ని కాలనీ పిల్లలు పార్క్ కోసం మూడు సంవత్సరాల క్రితం బ్రహ్మకుమారి వారికి మునిసిపల్ సంఘం తీర్మానం చేసింది. అయితే బ్రహ్మ కుమారి వారు పార్క్ కాకుండా మునిసిపల్ నిబంధనలకు విరుద్ధంగా శ్వాశిత భవన నిర్మాణాలం చేస్తూ స్థలాన్ని అన్యాక్రాంతం చేస్తున్నారని వారు అరోపించారు. మునిసిపల్ అధికారులు పరిశీలించి నిర్మాణంలోని భవన నిర్మాణం అపి పిల్లల పార్క్ ఎర్పాటు చేయాలని వారు కొరారు.

## నూతన ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన సావిత్రి



యాడికి, మేజర్ న్యూస్ : యాడికి మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు శుక్రవారం నూతన ఎంపిడిఓగా సావిత్రి బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. అలాగే నూతన ఎంపిడిఓ సావిత్రికి కార్యాలయపు సిబ్బంది స్వాగతం పలికారు.

## ప్రతి వ్యక్తి సేవాభావాన్ని అలవర్చుకోవాలి - ప్రిన్సిపల్



కుందుర్పి, మేజర్ న్యూస్ : సమాజంలోని ప్రతి వ్యక్తి సేవా భావాన్ని అలవర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఋషి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అరుణ తెలిపారు. మండల కేంద్రంలోని ఋషి డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ కోఆర్డినేటర్ నగేష్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని జంబుగుంపులలో గ్రామంలో వారం రోజులపాటు జరుగుతున్న ఎన్ఎస్ఎస్ క్యాంప్ ప్రారంభించారు. రెండవ రోజు గురువారం కళాశాల విద్యార్థులు పరిసరాలు పరిశుభ్రతలో భాగంగా స్థానిక ఆంజనేయస్వామి దేవాలయం గ్రామ ప్రధాన వీధులను శుభ్రం చేసి, కంపచెట్లను తొలగించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ అరుణ మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రతివ్యక్తికి సేవా భావం అవసరమని, ఆ సేవాభావాన్ని విద్యార్థి దశ నుండి అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు గ్రామప్రజలు పాల్గొన్నారు.

## పేదలకు మెరుగైన వైద్యం అందించాలన్నదే 'జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యం'

### - వైస్ ఎంపీపీ పుష్పవతి



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని తగ్గుపర్తి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమం శుక్రవారం ఎంపీపీ స్కూల్ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వైస్ఎంపీపీ పుష్పవతి ముఖ్యఅతిథిగా పాల్గొనగా, ఇన్చార్జ్ ఎంపీడీవో దామోదరయ్య, ఈఓఆర్డి మాధవరెడ్డి, డాక్టర్ కార్తీక్ రెడ్డి, డాక్టర్ చంద్రశేఖర్ నాయక్, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ రిషికేష్, సూపర్వైజర్ వెంకటరమణ, పంచాయతీ కార్యదర్శులు శంకర్, మమత ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ప్రతీ పేదవాడికి మెరుగైన వైద్యం ఉచితంగా అందించాలనే లక్ష్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమం కార్యక్రమాన్ని చేపట్టిందని, వైద్యుల సలహాలను పాటించి, ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్యానికి, విద్యకు ఎంతో ప్రాధాన్యమిస్తోందన్నారు. 'ఫ్యామిలీ డాక్టర్ ద్వారా సచివాలయాల పరిధిలో రోగుల ఇళ్లకు వెళ్లి ప్రజల ఆరోగ్య సమస్యలను తెలుసుకుంటోందని, వారి వ్యాధులను గుర్తించి తగిన వైద్యం అందిస్తోందని అన్నారు. ప్రతి పేదవాడికి ఇంటి చెంతనే వైద్యం అందిం చాలనే బృహత్తర లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఎంతో ఖరీదైన వైద్యాన్ని ఈ శిబిరాలలో నిపుణులైన వైద్యులతో ఉచితంగా జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్నారని, కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకుంటున్నారన్నారు. అనంతరం డాక్టర్ కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మొత్తం 406 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించామని అనారోగ్యంతో ఉన్న వారికి మందులు ఉచితంగా అందించడం జరిగిందని కంటి వైద్య చికిత్సలు నిమిత్తం 27 మందిని అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి పంపించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు రాజగోపాల్, ఎర్రిస్వామి, వైద్య సిబ్బంద, సచివాలయ సిబ్బంది, ఆశ వర్కర్లు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు

మొదటి పేజీ తరువాయి

డెత్ కేసులు, మోర్ దెన్ 10 ఎలక్టర్స్, తదితర వాటికి సంబంధించి కొన్ని కేసులు పెండింగ్ ఉన్నాయని, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఓటర్ల జాబితాలో చేర్పులు, తొలగింపులను నిత్యం మానిటర్ చేయడం జరుగుతోందని వివరించారు. ఎన్నికల నేపథ్యంలో ఇప్పటికే సెక్టోరియల్ అధికారులకు, ఏఎల్ఎంటిలకు శిక్షణ పూర్తి చేయడం జరిగిందని, రెండవ విడత శిక్షణ వచ్చే వారంలో నిర్వహిస్తామన్నారు. జిల్లాలో పోలింగ్ సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని, అడిషనల్ పోలింగ్ సిబ్బందిని గుర్తించామన్నారు. జిల్లాలో 10 వరకు పోలింగ్ స్టేషన్లో మౌలిక వసతుల కల్పన చేపట్టడం జరుగుతోందని, వారం రోజుల్లోపు పనులను పూర్తి చేస్తామన్నారు. జిల్లాలోకి మద్యం, డబ్బు అక్రమ రవాణా జరగకుండా సరిహద్దు చెక్ పోస్ట్ లను బలోపేతం చేశామన్నారు. ఎన్నికలకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో చేర్పులు, తొలగింపులను నిత్యం మానిటర్ చేయాలన్నారు. అన్ని వివరాలు ఎప్పటికప్పుడు ఎన్నికల కమీషన్ కు పంపించాలన్నారు. ఎన్నికల కమీషన్ సూచనలు పాటించాలని, ఎన్నికల విధులపై ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదన్నారు. ఎన్నికల సన్నద్ధతపై అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈఆర్ఓలు, ఎఈఆర్ఓలు, నోడల్ అధికారులు ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు విధులను సక్రమంగా నిర్వర్తించాలని ఆదేశించారు.

అనంతరం ఈఆర్ఓలతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో అధికారులు నిత్యం అప్రమత్తంగా ఉండాలన్నారు. బిఎల్ఓలతో క్షేత్రస్థాయిలో ఇంటరాక్ట్ కావాలని, సంబంధిత ఏఈఆర్ఓలతో ఈఆర్ఓలు సమావేశం నిర్వహించాలన్నారు. క్లెయిమ్స్ లను ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. పోలింగ్ స్టేషన్ వారిగా ఎలక్టోరల్ రోల్ సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. పోలింగ్ స్టేషన్లలో అవసరమైన మరమ్మత్తులు వెంటనే చేపట్టాలన్నారు. సాధారణ ఎన్నికల -2024 సన్నద్ధతపై అధికారులు వారికి కేటాయించిన విధులను సక్రమంగా, బాధ్యతగా నిర్వర్తించాలని ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ ఈఆర్ఓలు వారి పరిధిలోని ప్రతి పోలింగ్ స్టేషన్ ను వ్యక్తిగతంగా తనిఖీ చేయాలన్నారు. అన్ని పోలింగ్ స్టేషన్లలో అవసరమైన సదుపాయాలు కల్పించాలని, మరమ్మత్తులు కూడా చేయించాలని, మండల స్థాయి టీంలు పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేయాలని సూచించారు. పోలింగ్ స్టేషన్లలో ఎలాంటి ఏర్పాట్లు చేపట్టాల్సి ఉందో ప్రతిపాదనలు సిద్ధం చేసి పనులు చేపట్టాలన్నారు. ప్రతి చోటా బోర్వెల్, ఫర్నిచర్, గేట్స్, విద్యుత్ సరఫరా, తదితర పనులు జరుగుతున్నాయా లేదా అనేది పరిశీలించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీఓలు గ్రంధి వెంకటేష్, రాణి సుస్మిత, వి.శ్రీనివాసులు రెడ్డి, ఈఆర్ఓలు వెంకటేశ్వర్లు, కరుణకుమారి, వెంకటనారాయణమ్మ, వరప్రసాద్, డిప్యూటీ కలెక్టర్ విశ్వనాథ్, డిఐఓ రవిశంకర్, ఎన్నికల సెల్ సీనియర్ అసిస్టెంట్ శామ్యూల్, తహసీల్దార్లు, ఎన్నికల డిటిలు, తదితరులు పాల్గొన్నారు.

## రూ.కోట్లకు ఎమ్మెల్యే టికెట్ అమ్ముకుంటున్న చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

నిర్వహించి పార్టీ నిర్దేశించి పంపిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిరుపేద ఉపాధి హామీ దినసరి కూలి అయిన ఈరలక్కప్పకు టికెట్ను కేటాయించారని ఆసాహసాన్ని ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు చేయగలరా? అని సూటిగా ప్రశ్నించారు.ఇన్ని రోజులు టిడిపిలోనే కొనసాగిన మాజీ ఎంపీ కేసినేని నాని స్వయంగా చంద్రబాబు టికెట్లు అమ్ముకుంటున్నాడని విమర్శించడం వాస్తవం కాదని మంత్రి ఎద్దేవ చేశారు.ఏ పార్టీ డబ్బున్న వాళ్లకు టికెట్ ఇస్తుందో అన్నది ప్రజలు గమనిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఏపీ సి సి అధ్యక్షురాలు షర్మిల రెడ్డి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు డైరెక్షన్లోనే విమర్శలు చేస్తున్నారని ఆయన దుయ్యపట్టారు. షర్మిల మడకశిర ప్రాంతంలో పర్యటిస్తుందని తద్వారా కాంగ్రెసుకు ఒరిగిందేమీ లేదని మరోపక్క కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలోనే కనుమరుగైందన్నారు. ఈసారి జరగబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ ఒక్క సీటు కూడా గెలుపొందే అవకాశాలు లేవని జోష్యంచెప్పారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మాజీ మంత్రి ప్రస్తుత సిడబ్ల్యుసి సభ్యులు రఘువీరా రెడ్డికి నమ్మి అనేక పదవులు ఇచ్చి ప్రోత్సహిస్తే ఆయన మరణానంతరం కిరణ్ కుమార్ రెడ్డి పంచన చేరి ఎలా దోచుకున్నారో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని ఆయన తెలయజేశారు. 2029లో మడకశిర జనరల్ అవుతుంది కాబట్టి ఆ సీటు నీకు ఇస్తామని భరోసా ఇవ్వడంతో రఘువీరా పార్టీలోని పలువురిని మభ్య పెట్టడానికి ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు.ఇన్ని రాజకీయాలు చేసే రఘువీరా రెడ్డికిఎన్నికల్లో పోటీ చేసే ధైర్యం ఉందా అని ఘాటుగా విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి ప్రజా బలంను నమ్ముకుని ముందుకు వెళుతుంటే ప్రతిపక్షాలన్నీ కూడా ఏకమై జగన్ పై అకారణంగా టార్గెట్ చేసి వ్యంగ్యాస్త్రాల నుసంధిస్తున్నారని విరుచుకుపడ్డారు. మేము చేసిన అభివృద్ధి ఏంటో ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి చూస్తే తెలుస్తుందని ఆయన తెలిపారు. కుల మతాలకు,పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందించిన జగన్మోహన్ రెడ్డి రానున్న ఎన్నికల్లో భారీ విజయంతో జగన్ మరోసారి ముఖ్యమంత్రి అవతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోనియోజకవర్గ పరిశీలకులు పోకల అశోక్ బాబు,మాజీ మంత్రి హెచ్చీ నర్సగౌడ్,మాజీ ఎమ్మెల్యే వైటి ప్రభాకర్ రెడ్డి,రాష్ట్ర కుంచటిగా వక్కలిగా కార్పొరేషన్ చైర్పర్సన్ డాక్టర్ నళిని రంగే గౌడ్,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దాల్మిల్ రవి శేఖర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది గోవర్ధన్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి శివకుమార్ సర్పంచ్ కరుణాకర్,జడ్పిటిసిలు అనంతరాజు, నరశింహమూర్తి, భూతరాజ్ సర్పంచ్ వాగేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఎంపీపీ ఉమాదేవిని సన్మానించిన ఎంపీడీవో



యాడికి, మేజర్ న్యూస్ : యాడికి మండల కేంద్రంలోని వైసీపీ మండల అధ్యక్షురాలు బొంబాయి ఉమాదేవిని నూతనంగా బాధ్యతలు చేపట్టిన మండల ఎంపీడీవో సావిత్రి శుక్రవారం మండల అధ్యక్షురా లిని సన్మానించారు. శాలువాలు కప్పి పూలమాలలు వేసి సన్మానించారు. ఇందులో నాగేశ్వర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా...

# లేదంటే చెప్పండి : హర్షవర్ధన్ రెడ్డి



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని నారాయణసం కాలనీ, లింగం నాయుడు కాలనీ తో పాటు పలు కాలనీలో కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు హర్షవర్ధన్ రెడ్డి పలు కాలనీలలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రజలకు అభివాదం చేస్తూ తమ సమస్యలు ఏమైనా ఉన్నాయా చెప్పండి ఈ సమస్యలను పరిష్కరిస్తాం అంటూ ఇంటింటికి తిరుగుతూ ప్రచారం కొనసాగించారు. అయితే రోడ్లు, డ్రైనేజ్ అస్తవ్యస్తంగా ఉందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వాటిని పరిష్కార దిశగా చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల కేంద్రంలో బొంబాయి రమేష్ నాయుడు, వైసీపీ సీనియర్ నాయకుడు బాలా రమేష్ బాబు, మాజీ జడ్పిటిసి వెంకటరామిరెడ్డి, కేశ్వరంపేట కొట్టే వెంకటరామిరెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, డిపుల్ శంకరతో పాటు భారీగా వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఎస్సైను సన్మానించిన సీఐ



**యాడికి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ తనదైన శైలిలో ఉద్యోగ బాధ్యతలు చేస్తూ అందరి మన్నలు పొందిన ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి ని శుక్రవారం సీఐ నాగార్జున రెడ్డి పోలీస్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. అనంతరం సిఐ మాట్లాడుతూ ఉద్యోగం అనేది బాధ్యతగా చేయడం అందులో వడవడికలు తడుబాట్లు ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తప్ప ఉన్నారు ఎన్ని బాధ్యతగా నిర్వహించిన ఎంత సిన్సియారిటీగా పనులు చేసిన బదిలీలు తప్పవు అది మాకు ఉన్నతాధికారులకు తప్పనిసరిగా ఇలాంటివి జరుగుతాయి. అయితే ఎన్ని నెలలు ఎన్ని సంవత్సరాలు విధులు నిర్వహించిన ప్రజలకు మంచి చేసి వారి మనలను పొందడమే మాకుఎంతో ఇష్టం ఎన్ని ఒత్తిడీలు వచ్చినా ప్రజలకు న్యాయం చేయాలని దిశగానే ప్రయత్నం చేస్తామని తప్ప మరొక కాదన్నారు. పోలీసు అంటే ఎవరు చులకనగా చూడదండి మేము ఇంతసేపునే వారికి న్యాయం చేయాలని ఆలోచన చేస్తాం ఉన్నన్నాళ్లు మంచి చేస్తాం గురు ప్రసాద్ రెడ్డి ఎస్సైగా విధులు నిర్వహించి చాలామంది ప్రజలు అతన్ని గొప్పవాడిగా అభివర్ణించారు. ఎందుకంటే అనవసరంగా ఎవరిపై చేయి చేసుకోకుండా అందరికీ అనుకూలంగా తప్పు ఎక్కడుంది న్యాయం ఎక్కడుంది అంటూ ఈ దిశగానే ప్రజలకు చేరువయ్యాడు. అలాంటి వ్యక్తి ఈరోజు బదిలీ కావడం మా పోలీస్ లో ఒక్కింత బాధ కలిగిస్తుంది. ఏది ఏమైనా మాకు ఈ బదిలీలు తప్పవు అంటూ సిఐ నాగార్జున రెడ్డి తెలిపారు. అనంతరం పోలీస్ సిబ్బంది ఘనంగా గురు ప్రసాద్ రెడ్డి ఎస్సై సన్మానించారు.

## గృహసారథులందరూ జీవిత బీమాకు దరఖాస్తు చేసుకోండి



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** కుందుర్పి మండలంలో గృహ సారథులుగా పనిచేస్తున్న వారందరూ జీవిత భీమాకోసం తమ తమ సచివాలయ కన్వీనర్ల వద్ద దరఖాస్తు చేసుకోవాలని జగనన్న సచివాలయ మండల కన్వీనర్ ఈర్లగోంది రాము ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గృహసారదులందరికి జీవిత భీమాను అందిస్తున్నారని, సచివాలయ కన్వీనర్ల వద్ద జెసిఎస్ యాప్ నమోదు చేయించుకోవాలన్నారు. మండల వ్యాప్తంగా 16 సచివాలయాల పరిధిలోని 48మంది సచివాలయ కన్వీనర్లు, 670గృహసారథులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు నూతన వస్త్రాలను అందజేసిన ఎంపిపి పవిత్ర, వైసిపి కన్వీనర్ ఎం.వన్నూరుస్వామి



**డి.హిరేహల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని హెచ్.సిద్ధాపురం గ్రామము నందు మండల ఎంపిపి ఎం పవిత్ర, మండల వైసిపి కన్వీనర్ ఎం. వన్నురస్వామి ఆధ్వర్యంలో దాదాపు 15 మందికి భవన నిర్మాణ కార్మికులకు తమ సొంత నిధులతో నూతన వస్త్ర బట్టలను తమ చేతుల మీదుగా పంపిణి చేసి తమ మంచి మనస్సును చాటుకున్నారు. సమాజానికి తమ వంతు సేవ చేయాలన్న తలంపు అభినందనీయమని, ఆయన చేస్తున్న కృషి మండలంలో ప్రజలకు సైతం చేదోడు వాదోడుగా అండగా నిలుస్తుండటం శుభ పరిణామం. గవిసిద్దేశ్వర స్వామి ఆశీస్సులతో ఇంక ఇలాంటివి సేవ కార్యక్రమాల నిర్వహిస్తాము అని ఈ సందర్భంగా మండల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ ఎం వన్నురస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఎన్నికల సంఘం సూచనలు తప్పనిసరిగా పాటించాలి

### జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** రానున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ఎన్నికల సంఘం ఆదేశాలు, నిబంధనలను అనుసరించాలని జిల్లా ఎన్నికల అధి కారి అరుణ్‌బాబు ఆదేశించారు. జిల్లాలో ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న కేసులను, ఏర్పాట్ల పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం నుండి జిల్లా ఎన్నికల అధికారులతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సాధారణ ఎన్నికల సన్నద్ధత, ఎలక్ట్రోరల్, ఇతర సమస్యలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ.కొండయ్య పుట్టపర్తి ఆర్డీఓ భాగ్య రేఖ,ఎన్నికల విభాగం డిప్యూటీ తాసిల్దార్ లు మైనుద్దీన్,నరసింహులు పాల్గొన్నా రు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ సూచనలు,ఎన్నికల విధివిధానాలపై ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదన్నారు.

**అనంతరం జిల్లా కలెక్టర్..** మాట్లాడుతూ జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అంశాలలో వెంటనే పురోగతి సాధించాలని, కాల వ్యవధి దృష్టిలో ఉంచుకొని పెండింగ్ లో ఉన్న అన్ని పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.ఓటర్ల జాబితాలో చేర్పుల పై ప్రత్యేక చొరవ చూపాలని, వివరాలన్నింటిని ఎప్పటిక ప్పుడు ఎన్నికల కమిషన్ కు పంపించాల్సి ఉంటుందన్నారు. ఈఆర్వోలు, ఏఈఆర్వోలు,నోడల్ అధికారులు ఎన్నికలకు సంబంధించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని ఆదేశించారు. ఎన్నికల నేపథ్యంలో అధికారులు బాధ్యతాయుతంగా తమ విధులను నిర్వర్తించాలని, క్షేత్రస్థాయిలో బీఎల్ఓ ల పనితీరుపై ప్రత్యేక పర్యవేక్షణ అలాగే రాజకీయ పార్టీల యొక్క ఫిర్యాదుల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ స్టేషన్ల వారీగా ఎలక్ట్రోరల్ రోల్ సమస్యలు పరిష్కరించాలన్నారు. వీఆర్వోలు వారి పరిధిలోని ప్రతి పోలింగ్ స్టేషన్ లను పరిశీలించాలని, మరి ముఖ్యంగా పెండింగ్ లో ఉన్న అన్ని క్లయిమ్స్ లను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వీలైనంత త్వరగా ఆయా పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎక్కడైనా ర్యాంపులు, టాయిలెట్స్ లేకపోతే వాటిని కూడా పూర్తి చేయాలన్నారు. స్వీప్ కార్యక్రమాలు ఈవీఎంలు , వివి ప్యాట్ల వినియోగంపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఆయా నియోజకవర్గాలలో ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ సెంటర్లు, ఈవీఎంలు భద్రపరిచే కేంద్రాలు మరియు కౌంటింగ్ కేంద్రాల్లో సక్రమంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.



# డంపింగ్ యార్డు కోసం స్థలాన్ని పరిశీలించిన

### ఎపిఐఐసి చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోరాళ్లు శిల్ప

**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** రాయదుర్గం పట్టణం శాంతినగర్ లోని డంపింగ్ యార్డ్ వల్ల అక్కడ ఉన్న ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలుగుతున్నందున, పట్టణానికి మధ్యలో ఉన్నందువల్ల పలు సమస్యలు కలుగుతుందని డంపింగ్ యార్డ్ ను పట్టణానికి దూరంగా నిర్వహించాలని రాయదుర్గం సమన్వయకర్త మరియు ఎపిఐఐసి చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి మరియు మునిసిపల్ చైర్ పర్సన్ పోరాళ్ళు శిల్ప మల్లాపురం లేఔట్ సమీపంలో మరియు మొలకల్మూర్ రోడ్డు సమీపంలో డంపింగ్ యార్డ్ కొరకు స్థలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ వలిభాష, వార్డు కౌన్సిలర్లు శ్రీనివాస్ రెడ్డి, తట్టే మంజునాథ్, గౌని లావణ్య, ఐనాపురం మంజునాథ్, శారద, షబ్బీర్, పోరాళ్ళు గోవిందరాజులు, కొంతం దేవరాజు, వైఎస్ఆర్సి పి నాయకులు శివ, పట్టణ కన్వీనర్ అరవా శివప్ప, వార్డు ఇన్చార్జ్లు భీమనపల్లి దివాకర్, గౌని శ్రీరామ్ రెడ్డి, గోల్డ్ ఇస్మైల్, నిజాముద్దీన్, తాడూరు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే వైవిఆర్‌ను కలిసిన నూతన డిఎస్పీ శివభాస్కర్

**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** నూతన పదవి బాధ్యతలు తీసుకున్న డిఎస్పీ శివభాస్కర్ శాసనసభ్యులు వై.వెంకటరామిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనతో పాటుగా గుంతకల్లు, గుత్తి, పామిడి సిఐ లు మహేశ్వర్ రెడ్డి, రామ సుబ్బయ్య, గణేష్, వెంకటరామిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి మరియు నూతనంగా బాధ్యతలు తీసుకున్న ఎక్సైజ్ సిఐ, నూతన గుత్తి ఎస్సై ఆశా బేగం, గుంతకల్లు రూరల్ ఎస్సై సురేష్, గుత్తి ఎస్సై నబిరసూల్ తదితరులు ఎమ్మెల్యేను కలిసిన వారిలో కలరు.

## పరిసరాల పరిశుభ్రతతో రోగాలు దూరం

### షేక్షానిపల్లిలో డ్రై డే, ఫ్రైడే కార్యక్రమం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గ్రామంలోని ప్రజలు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటిస్తే రోగాలు దరిచేరవని హెల్త్ సూపర్వైజర్ నాగరత్న అన్నారు. పెద్ద కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య విద్యా బోధకులు వెంకటరమణ ఆదేశాల మేరకు శుక్రవారం షేక్షానిపల్లి లో డ్రై డే, ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా వైద్య ఆరోగ్య సిబ్బంది గ్రామంలోని పలు కాలనీలను సందర్శించి పరిసరాల పరిశుభ్రతకు చర్యలు చేపట్టారు. డెంగీ, మలేరియా కు కారణమైన దోమల నివారణకు ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. మురికి కాలువల వద్ద దోమల నివారణకు క్రిమిసంహారిక మందులను పిచికారి చేశారు. మురుగునీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో ఆయిల్ బాల్స్ వేసి, అవసరమైన చోట పొడి సున్నం చల్లారు. జ్వరాలు వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలు అవగాహన కల్పించారు. గ్రామంలో ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రత తమ వంతు బాధ్యతగా గుర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుళ విస్తరణ అధికారి గోవిందు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ చందన, ఏఎన్ఎం వరలక్ష్మి, ఆరోగ్య సహాయకులు ఎం. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జయహో చంద్రబాబు... వచ్చేది టిడిపి పరిపాలన.. కదిలిరండి సైనికులారా

### - జెసి ప్రభాకర్ రెడ్డి



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల పరిధిలోని రెండో రోజు బస్సు యాత్రను తాడిపత్రి టిడిపి నాయకుడు జేసీ ప్రభాకర్ రెడ్డి శుక్రవారం నిర్వహించారు. మండల పరిధిలోని నిట్టూరు తిమ్మాపురం వేములపాడు ఎన్ కొత్తపల్లి పెండేకల్లు గ్రామాల్లో భారీ ఎత్తున టిడిపి కార్యకర్తలతో బస్సు యాత్ర నిర్వహించారు. రండి తెలుగుదేశం కార్యకర్తలారా వచ్చేది చంద్రబాబు ప్రభుత్వమే అంటూ ప్రతి టిడిపి కార్యకర్త సైనికుడిగా పని చేయాలంటూ నినాదాలు ఇవ్వడంతో కార్యకర్తల్లో ఉత్సాహం నిండుకుంది ప్రతి మాటలను టిడిపి కార్యకర్తల్లో ధైర్యాన్ని నింపిన జేసీ ప్రభాకర్ రెడ్డి మాటలకు కార్యకర్తలు మంత్రముద్దులయ్యారు. జై జెసి ప్రభాకర్ రెడ్డి అంటూ నినాదాలు చేస్తుంటే ప్రభాకర్ రెడ్డి జయహో చంద్రబాబు అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రుద్రం నాయుడు, ఏపీ ఫైబర్ నెట్వర్క్ ఇన్చార్జ్ అలవకుండా చందు, వడ్డెర్ల సంఘం అధ్యక్షుడు బొట్టు శేఖరు, జిల్లా అధ్యక్షుడు మధురాజు, దడియాల ఆదినారాయణ, పెయింటర్ విజయ్, తిరుపురం నీలకంఠ వియం స్కూల్ కరెస్పాండెంట్ విశ్వనాథ్ తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు కప్ అందజేసిన ఎమ్మెల్యే



తనకల్లు, మేజర్ న్యూస్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన ఆడు దాం ఆంధ్ర కార్యక్రమంలో శుక్రవారం భాగం గా మండల స్థాయి ఎంపికలో విజయం సాధించిన జట్టుకు శాసన సభ్యు లు డాక్టర్ పివి సిద్ధా రెడ్డి కప్ తో పాటు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి మాట్లా డుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో గ్రామీణ స్థాయి నుండి క్రీడలను ప్రోత్సహిస్తూ ఆసక్తిగల ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొనేందుకు అవకా శం కల్పించారన్నారు. క్రీడలు అన్నవి మాన సిక ఉల్లాసం, శారీరక రుగ్మతను తొలగిస్తా యని ఈ సందర్భంగా తెలియజేశారు. నైపు ణ్యం గల ప్రతి క్రీడాకా రుడు కూడా మంచి స్థాయికి ఎదిగేందుకు ఇది ఒక వేదికగా ఉపయోగపడుతుందన్నారు. కాబట్టి క్రీడాకా రులు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని పై స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకు న్నారు. ఈ కార్య క్రమంలో ఎంపీడీవో పూల నరసింహులు, మండల కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, కొక్కంటి శ్రీనివాసులు నాయుడు, బాబా ఫక్రుద్దీన్ కొండ మల్లికార్జున, ఇటికే వెంకటర మణ, పోలం సిద్ధారెడ్డి, పోల శీన క్రీడాకారులు పాల్గొ న్నారు.

## ఏపీ టీచర్స్ జేఏసీ ఉమ్మడి జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక





అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఏపీ టీచర్స్ జేఏసీ ఉమ్మడి అనంతపురం జిల్లా కార్యవర్గమును రాష్ట్ర జేఏసీ సెక్రటరీ జనరల్ అశోక్ కుమార్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్రస్థాయిలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు కల్పలత, ఎం.వి రామచంద్రారెడ్డి, శ్రీ పి. చంద్రశేఖర్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు, ఏపీ జిఈఎఫ్ చైర్మన్ కాకర్ల వెంకట్రాం రెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ జేఏసీలో 55 ఉపాధ్యాయ, అధ్యాపక ,విద్యాశాఖ సంబంధిత సంఘాలతో జేఏసీ ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయ, అధ్యాపక, విద్యాశాఖ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి, చర్చలలో ప్రాతినిధ్యం వహించడానికి జెఎసి ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నూతన కమిటీలో ఏపీ టీచర్స్ ఉమ్మడి అనంతపురం జిల్లా జేఏసీ జిల్లా చైర్మన్ గా విష్ణువర్ధన్ రెడ్డి, జనరల్ సెక్రెటరీగా వి ప్రభాకర్, డిప్యూటీ సెక్రటరీలుగా ఎస్ నాగిరెడ్డి, బి చంద్రశేఖర్ రెడ్డి, ట్రెజరర్ గా కే పుల్లారెడ్డి, కోచెర్మన్లుగా వి. ఓబిరెడ్డి, జి. క్రిష్ణ ప్రసాద్, లస్కర్ నాయక్, కే.యల్లప్ప, వైస్ చైర్మన్లుగా ఏ గోపాల్, సి గోపాల్ రెడ్డి, కే కవిత, కే బాబయ్య, సెక్రటరీలుగా జి వెంకటరమణప్ప, వైసీ ప్రసాద్ రెడ్డి, ఎస్ కృష్ణకుమార్, పి నాగేంద్ర గౌడ్, పబ్లిసిటీ సెక్రటరీగా ఎంవి శివారెడ్డి లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా జేఏసీ నూతన చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి , వాటిని సాధించడానికి జేఏసీ కృషి చేస్తుందని తెలియజేశారు. ఉద్యోగులకు మధ్యంతర భృతిని, 2003 డీఎస్సీ వారికి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు రావలసిన పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

## అగళి ఎస్సైగా వీరేష్ బాధ్యతల స్వీకరణ



అగళి మేజర్ న్యూస్:అగళి మండలం ఎస్సైగా వీరేష్ శుక్రవారం పదవి బాధ్యతలు తీసుకున్నారు.పుట్టపర్తి అర్బన్ పోలీస్ స్టేషన్ నుంచి బదిలీపై అగళి కి రావడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై వీరేష్ మాట్లాడుతూ అగళి మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. అత్యవసర సమయంలో ప్రజలు తమను సంప్రదించాలని సూచించారు. అక్రమ వ్యాపారాలు చేసే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ వీరేష్ తెలిపారు.

## జనసేన గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం

**– నాయకులకు జనసేన అర్బన్ ఇంచార్జ్ టిసి వరుణ్ దిశా నిర్దేశం**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : క్షేత్రస్థాయిలో జనసేన పార్టీని బలోపేతం చేస్తూ గెలుపే లక్ష్యంగా పనిచేద్దామని జనసేన జిల్లా అధ్యక్షులు, అర్బన్ నియోజకవర్గం ఇన్చార్జ్ టీసీ వరుణ్ డివిజన్ స్థాయి నాయకులకు దిశా నిర్దేశం చేశారు. శుక్రవారం ఉదయం స్థానిక రామ్ నగర్ కార్యాలయంలో 11 నుంచి 30 డివిజన్లో నాయకులు, సాయంత్రం 31 నుంచి 50 డివిజన్ల నాయకులతో వరుణ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన నాయకులు కార్యకర్తలు 2024 ఎన్నికలకు సమాయత్తం కావాలన్నారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి ప్రజలకు వివరించాలన్నారు. డివిజన్లో నెలకొన్న స్థానిక సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు శ్రీ పొదిలి బాబురావు, నగర ఉపాధ్యక్షులు సదానందం, గండి శ్రీనివాసులు (సీనియర్ అడ్వకేట్) జిల్లా కార్యదర్శి కిరణ్ కుమార్, ఏసిఎఫ్ వ్యవస్థాపకులు నేత్ర శ్రీనివాసులు, చిరంజీవి యువత వైస్ ప్రెసిడెంట్ షామీర్ భాష, సురేష్, నగర ప్రధాన కార్యదర్శులు హుస్సేన్, దరాజ్ భాష, నగర కార్యదర్శులు కుమ్మర మురళి, రాజేష్ కన్నా, అంజి, కేశవ్, వీరమహిళలు దాసరి సరిత పాల్గొన్నారు.

## పెళ్లి, పిల్లలు లేని నిరుపేద ఈరలక్కప్ప మంచి పాలన అందిస్తారు..

**– ఉమ్మడి జిల్లా వైస్సార్సీపీ కో ఆర్డినేటర్ మంత్రి పెద్దిరెడ్డి**



రొళ్ల, మేజర్ న్యూస్ : యావత్ భారత్ దేశాన్ని సుదీర్ఘ కాలం పాలించి సుపరీ పాలన అందించిన నాయకులు మాజీ, తాజా ప్రధానులు వాజుపేయి, నరేంద్ర మోదీ,సీ ఎం యోగి ఆదిత్యనాథ్ తరహాలో నే పెళ్లి పిల్లలు లేని నిరుపేద ఈరలక్కప్ప ఎమ్మెల్యే అయినా నంతరం అదే తరహాలో మంచి పాలన అందిస్తారని మంత్రి పెద్ది రెడ్డి రామచంద్ర రెడ్డి, మాజీ మంత్రి నరసే గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం రొళ్ల మండల కేంద్రంలో లక్ష్మి ప్యాలెస్ కల్యాణ మండపం లో కన్వీనర్ నరసింహ రెడ్డి అధ్యక్షతన సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ పేద కుటుంబంలో జన్మించి ఉపాధి హామీ పథకం కూలీ పనులతో కుటుంబాన్ని పోషించుకుంటు ఇందిరమ్మ కుటుంబంలో నివసిస్తున్న నిరుపేద మడకశిర నియోజకవర్గం వైస్సార్సీపీ సమన్వయకర్త అభ్యర్థి ఈరలక్కప్ప ను అత్యధిక మెజార్టీ తో గెలిపించి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ని మరోసారి ముఖ్యమంత్రి చేసేందుకు అందరు సైనికుల్లా పనిచేసి తమ అమూల్యమైన ఓట్లను కానుకగా అందించాలని ఉమ్మడి జిల్లాల నియోజకవర్గాల ప్రాంతీయ కో ఆర్డినేటర్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి నాయకులు, కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. 14 సంవత్సరాల పాలనలో మాజీ సీ ఎం చంద్రబాబు ప్రజలకు మోసం చేశారు తప్ప అభివృద్ధి చేయలేదన్నారు. ప్రస్తుతం చంద్రబాబు మాయ మాటలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. ప్రజలు తగిన గుణపాఠం నేర్పించడానికి సిద్దంగా ఉన్నట్లు తెలియజేసారు. కాగా ప్రస్తుతం జగన్ మోహన్ రెడ్డి పాలనలో అభివృద్ధి, సంక్షేమం కనపడుతుందని దింతో అన్ని వర్గాల ప్రజలు జగన్ కు జేజేలు పలుకుతన్నట్లు వివరించారు. ఎన్నికలకు ముందు జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలను వంద శాతం అమలు పరచి రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో నడిపిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి హిందూపురం జోలదారాశి శాంతమ్మ, నియోజకవర్గం పరిశీలకులు పోకుల అశోక్ కుమార్, ఎంపీ మాజి మంత్రి నరసే గౌడ్, హిందూపురం మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘని, జడ్పీటీసీ చైర్పర్సన్ గిరిజమ్మ జడ్పీటీసీలు , అనంతరాజు,భూతరాజు, సరోజమ్మ, మూర్తి, కుంచిటి వక్కలిగా ఛైర్పర్సన్ నళిని రంగే గౌడ్, ఎంపీపీ కవిత విజయ్ రంగే గౌడ్, డైరెక్టర్ నేత్రవతి, కన్వీనర్ నరసింహ రెడ్డి, స్థానిక సర్పంచ్ రామ లక్ష్మమ్మ, నాయకులు జీ బీ శివకుమార్, వై సీ గోవర్ధన్ రెడ్డి, రవిశేఖర్ రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీ లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సచివాలయాలు, రైతు భరోసా కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బాలసముద్రం గ్రామ సచివాలయం నూతన భవనంతో పాటు టి. సదుం గ్రామ సచివాలయ భవనం, గొల్లవారి పల్లి రైతు భరోసా కేంద్రములను, రూ.86 లక్షలతో తన కల్లు నుండి ఉస్తినిప ల్లికి తారు రోడ్డును శుక్రవారం కదిరి శాసన సభ్యులు డాక్టర్ పి వి సిద్దా రెడ్డి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి గడపకు మెరుగైన ప్రభుత్వ సేవలు అందించడమే లక్ష్యంగా గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకురా వడం జరిగిందన్నారు. ఈ వ్యవస్థల ద్వారా గతంలో ఎన్నడూ లేనివిధంగా జగనన్న ప్రభుత్వం ప్రజారంజక పాలన చేస్తున్నదన్నా రు. కులం మతం వర్గం అన్న బేధం లేకుండా కేవలం అర్హతే ప్రామా ణికంగా తీసుకొని సంక్షేమ కార్యక్రమాల ను అమలుపరచడం జరుగుతున్నదన్నారు. ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి సహకారంతో నియోజకవర్గ వ్యాప్తం గా 135 గ్రామాలకు అప్రోచ్ రోడ్లను నిర్మిం చి అత్యవసర సేవలను అందుబాటు లోకి తీసుకొచ్చా మన్నారు. గత 30 సంవత్సరాలలో జరిగినటువంటి అభివృద్ధిని కేవలం నాలుగున్నర సంవత్స రాల కాలంలో జగనన్న అభివృద్ధి అంటే ఏమి టో చేసి చూపించారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, కొక్కంటి శ్రీనివాసులు నాయుడు, ఎంపీడీవో పూల నరసింహులు, మండల వ్యవసాయ అధికారి శ్రీహరి నాయ క్, గొల్లవారిపల్లి అగ్రికల్చర్ అసిస్టెంట్ లక్ష్మీ, సర్పంచులు సుజాతమ్మ, సరస్వ తమ్మ, రామచంద్రారెడ్డి కృష్ణా రెడ్డి, నాయకులు బాబా ఫక్రుద్దీన్, కొండా మల్లికార్జున, పోలం సిద్ధారెడ్డి, వెంకటర మణ, చిన్నపరెడ్డి, ఎంపీటీసీ హిమదర్ రెడ్డి అమర్ కార్తికేయ, రమణారెడ్డి, చిదానం దరెడ్డి, దుగినేపల్లి బయారెడ్డి, హేమ శేఖర్ రెడ్డి,జంగం రెడ్డి, గణేష్ రెడ్డి, బాలిరెడ్డి కొక్కంటి అలీ, మబ్బు మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## కిడ్నీ మార్పిడికి దాతల సహాయం మరువలేం...

**– ప్రత్యేక చొరవ చూపిన జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : రెండు కిడ్నీలు ఫెయిల్యూర్ అయ్యాయి. కిడ్నీ మార్పిడి తప్పనిసరి. కిడ్నీ ఇచ్చే దాత అమ్మ ఉన్నప్పటికీ కిడ్నీ మార్పిడి ఆపరేషన్ కు అయ్యే ఖర్చు ఎలా భరించాలని బాధ పడుతున్న కానిస్టేబుల్ కు జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆధ్వర్యంలో సహచర పోలీసులు అండగా నిలిచారు. తమకు చేతనైనంత ఆర్థిక సాయం అందించారు. ఆర్డీటీ సంస్థ వారి సహాయం తీసుకున్నారు. అందరూ కలసి దేవుడి రూపంలో వెళ్లి సాయం అందించారు. దాతల ఆర్థిక సాయం వల్ల కిడ్నీ మార్పిడి చేయించుకుని విజయవంతంగా తిరిగొచ్చి మళ్లీ ఆరోగ్యం మెరుగుపరుచుకున్న అనంతపురం డిటిసి కానిస్టేబుల్ ఎన్ రవికుమార్ (పి.సి. నంబర్ 3144 ) తన కుటుంబ సభ్యులతో కలసి జిల్లా ఎస్పీ ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయంలో కలసి కృతజ్ఞతలు తెలియజేశారు. కిడ్ని మార్పిడికి అయ్యే ఖర్చు కోసం జిల్లా వ్యాప్తంగా పోలీసులు మరియు అనంతపురం ఆర్డీటీ వారు సుమారు రూ.10 లక్షలు సాయం చేశారని... ఎస్పీ చొరవ తీసుకోవడం వల్ల తమ కుటుంబం అనాథగా మిగలకుండా పునర్జన్మతో తిరిగి యథాస్థితికి చేరుకున్నామని ఎస్పీ ముందు కానిస్టేబుల్ వెలువరించారు. కానిస్టేబుల్ కుటుంబంతో పాటు డీసీఆర్బీ సి.ఐ విశ్వనాథచౌదరి, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రాలోకనాథ్, సుధాకర్ రెడ్డి, గాండ్ల హరానాథ్, శివప్రసాద్, కలిశారు.



## వైసీపీని వీడి 60 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరిక

**– పార్టీ గెలుపు కృషి చేస్తా: ఉమ్మడి గురు ప్రసాద్ రెడ్డి**

తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి మండల పరిధిలోని గన్నేవారిపల్లి కాలనీ యందు వైసిపి మీద అసంతృప్తితో ఉన్న వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగ నాయకుడు, ఉమ్మడి గురు ప్రసాద్ సేవ సమితి ట్రస్ట్ చైర్మన్ ఉమ్మడి గురు ప్రసాద్ రెడ్డి గతంలో రాజీనామా చేశారు. తన రాజకీయ భవిష్యత్తు ఆలోచనతో శుక్రవారం ఉమ్మడి గురు ప్రసాద్ రెడ్డి అలాగే ఆయనతో కలిసి మరో 60 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జేసీ అస్మిత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.ఆయన మాట్లాడుతూ గతంలో వైఎస్ఆర్సిపి అధికారంలోకి రావడం కోసం తన శక్తి మేరకు పోరాడని వైఎస్ఆర్సిపి పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్యకర్తలను గుర్తించలేకపోయింది అన్నారు. కష్టకాలంలో ఉన్న కార్యకర్తలకు అండగా నిలిచే జెసి ఫ్యామిలీ ఆదర్శమని అందుకే వైయస్సార్ పార్టీ వీడి తెలుగుదేశం దేశం పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు. అలాగే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం తన శక్తి మేరకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చింబిలి వెంకట రమణ, సూర్యముని ,కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



# అభివృద్ధినిచూసి ఓటు వేయండి

**- మంత్రి ఉషాశ్రీ చరణ్**





**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ప్రవేశపెట్టని ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనకు వచ్చే ఎన్నికల్లో ప్రజలు పట్టం కట్టాలని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి, సమన్వయకర్త ఉషా శ్రీ చరణ్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలం లోని బుసయ్య గారి పల్లి, నాగినాయని చెరువు తాండా, వెలుగు మాకుల పల్లి, గుడిపల్లి, చిన్న బాబయ్య పల్లి, తుంగోడు, కావేటి నాగేపల్లి, కూగటూ మాను పల్లి, వెలిదడకల, పత్తికుంట పల్లి, రెడ్డి చెరువు పల్లి, మరుకుంట పల్లి గ్రామాల్లో జరిగిన ఆత్మీయ పలకరింపు యాత్రలో మంత్రి పాల్గొన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి తో పాటు సంక్షేమ పథకాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ లకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత దక్కిందన్నారు. వైఎస్సార్ సీపీ కార్యకర్తల జోలికి టీడీపీ నాయకులు రావాలంటే నన్ను దాటి రావాలని అన్నారు. అన్నివిధాలా కార్యకర్తలకు తాను అండగా ఉంటానని వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలోఎంపీపీ గంగమ్మ, వెంకటరత్నం, వైసిపి నాయకులు నారాయణ రెడ్డి, వెంకట రత్నం, జెడ్పీటీసీ అశోక్, సర్పంచ్ అంజి నాయక్, శ్రీనివాస్ రెడ్డి, వెంకట నారాయణ రెడ్డి, కళ్యాణ్, వేణు, లక్ష్మి నరసప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల శంఖారావం పూరించిన తెదేపా

**- కరపత్రికలను అందజేసిన తెదేపా శ్రేణులు**

**- వైసిపి అరాచకాలను ప్రజలకు తెలియజేయాలని నిర్ణయం**



**ధర్మవరం మేజర్ న్యూస్** ధర్మవరం పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఎన్నికల శంఖారావం పూరించింది. ధర్మవరం పట్టణంలో గల 2 వ వార్డ్ చంద్రబాబునగర్ లో ఉన్న శ్రీనీలకంఠేశ్వర స్వామి దేవా లయంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 2 వవార్డ్ చంద్రబాబునగర్ కాలనీలో ప్రచార కార్య క్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి భవిష్యత్తుకు గ్యారంటీలో గల సూపర్ సిక్స్ పథకాలను కరపత్రం ద్వారా ప్రతి ఒక్కరికి తెలి యజేసి రాష్ట్రంలో చంద్రబాబును, ధర్మవరంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పరిటాల శ్రీరామ్ ని ఆశీర్వదించాలని ప్రజలను అభ్యర్థిం చారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అరాచక, అవినీతి పాలన కొనసాగిస్తుందని అవినీతి పాలనకు అంతిమ ఘడియలు ఆసన్నమైనాయని మరో 70 రోజులలో రాష్ట్రంలో ప్రజారంజక ప్రభుత్వం రాబోతుందన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ ఐదేళ్లలోనే తొమ్మిది సార్లు కరెంటు చార్జీలు పెంచి ప్రజలపై మోయలేని భారం మోపిందని ఇంటి గుత్తలు ఏడాదికి 15% ద్వారా ఐదేళ్లలో 75% పెంచారని, పెట్రోల్,డీజిల్ ధరలు ఏరాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికంగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటి పేదవారు కనీసం పట్టెడు అన్నం తినడానికి కూడా ఇబ్బంది పడుతున్నారని తీవ్రస్థాయిలో విమర్శించారు. వైసీపీ అరాచకాలను తుద ముట్టడించడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కమతం కాటమయ్య, ఫణి కుమార్, పరిశే సుధాకర్ భీమినేని ప్రసాద్ నాయుడు బొట్టు కృష్ణ, షీలా మూర్తి, రాళ్లపల్లి షరీఫ్, రహీం, సనత్ కుమార్, బాబా తదితరులు పాల్గొన్నారు.

# కాంస్య పతకాలు సాధించిన శ్రీ నాగార్జున పాఠశాల



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రొద్దుటూరు వారు నిర్వహించిన "దశమందం విద్యాసేవ సదన్" అనే పరీక్షలలో పట్టణానికి చెందిన శ్రీ నాగార్జున ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభను ఘనపరిచి ఉత్తీర్ణత సాధించడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు బాల ఆంజనేయులు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మా పాఠశాలలో చదువుతోపాటు క్రీడలు, వివిధ అంశాలపై కూడా చక్కటి శిక్షణ ఉంటుందని తెలిపారు. ఇందులో భాగంగా దశమందం విద్యాసేవ సదన్ లో మా ఆణిముత్యాలు టి.మౌనిష, ఆర్. లికిత బంగారుపతకాలను పకాంస్య పతకాలను సాధించడం, అదే విధంగా అదే విధంగా డి. బాబావలి, ఏ. హాసిని అనే విద్యార్థులు వెండి పతకాలు సాధించడం, ఆర్. చైతన్య సాయి, టి. భావన కాంస్య పతకాలు సాధించడం జరిగిందని వారు తెలిపారు.

## ఆలయాలను పర్యవేక్షించిన ఢిల్లీ రెడ్డి

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని పలు ఆలయాలను తిరుమల తిరుపతి టిటిడి పర్యవేక్షణ అధికారి ఢిల్లీ రెడ్డి ధర్మవరం పట్టణంలో పర్యటించారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా ఆలయ నిర్మాణం కొరకు, ఆర్థిక సహాయము కొరకు దరఖాస్తు చేసుకున్న పట్టణంలోని సిద్దయ్యగొట్టలో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ఆలయ అధ్యక్షురాలు జయశ్రీ తో పాటు ఆలయ నిర్మాణ పనులను వారు పర్యవేక్షించారు. అదేవిధంగా దేవాలయాల యొక్క రిజిస్ట్రేషన్ వివరాలు, స్థలము యొక్క వివరాలు, కావలసిన నిధులు గురించి వారు పూర్తి దశలో సమీకరించారు. ఢిల్లీ రెడ్డితోపాటు పురాణ పండిట్ గజ్జల వేణుగోపాల్ కూడా హాజరై పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా చెన్నై కొత్తపల్లి మండలం ఆమిదాలకుంట గ్రామంలో గల సీతారాముల గుడికి భజన మందిరం నిర్మాణం కొరకు నాగమణి దరఖాస్తు చేసుకున్న విధంగా దేవాలయాన్ని కూడా వారు పరిశీలించి రిజిస్ట్రేషన్ స్థలం యొక్క వివరాలను తెలుసుకున్నారు. తదుపరి ఢిల్లీ రెడ్డి మాట్లాడుతూ ఈ రెండు ఆలయాలపై సమగ్ర నివేదికను తిరుమల తిరుపతి దేవస్థానానికి సమర్పించి, తద్వారా నిధులను విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ధర్మాచార్యులు నక్కల వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు ఉచిత గుండె వైద్య శిబిరం

**రామగిరి మేజర్ న్యూస్ :** అక్కమ్మ అమ్మవారి ఆశీస్సులతో కట్టింటి గౌడ్లు పెద్దలు మరియు గ్రామ ప్రజల సహాయ సహకారంతో రామగిరి మండల ప్రాంతంలో నేడు ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కట్టింతి గౌడ్లు తెలియజేశారు. ఉదయం 10 గంటల నుంచి రెండు గంటల వరకు అక్కమ్మ గార్ల గుడి దగ్గర ఆదిశేషయ్య ఇంటిదగ్గర ఈ ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించినట్టు వారు తెలిపారు. ముఖ్యంగా గుండె నొప్పి గుండె దడ ఆయాసం కళ్ళు తిరగడం గుండెలో మంట కలగడం ఛాతిలో బరువుగా ఉండడం నిద్రలో ఆయాసం వచ్చి లేచి కూర్చోవడం కాళ్లు వాపు రావడం చెమటలు పట్టడం ఇలాంటి లక్షణాలున్న సమస్యలతో బాధపడుతున్న వారందరూ సంప్రదించగలరని వారు తెలియజేశారు. క్యాంపుకు హాజరయ్యే ప్రతి ఒక్కరూ తప్పక మాస్కు ధరించి రావాలని వారు తెలిపారు.

# టిడిపిని ఆదరించండి

**-గ్రామాల్లో విస్తృత ప్రచారం**



**ధర్మవరం మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీని వచ్చే ఎన్నికల్లో ఆదరించి పటం కట్టాలని తెలుగు దేశంమండల నాయకులు పిలుపు నిచ్చారు. ఇంటింటికి వెళ్లి భవిష్యత్తుకు గ్యారంటీలో గల సూపర్ సిక్స్ పథకాలను కరపత్రం ద్వారా ప్రతి ఒక్కరికి తెలియజేసి రాష్ట్రంలో చంద్రబాబును, ధర్మవరం మండలం లోని పలు గ్రామాల్లో పర్యటించి టీడీపీ అభ్యర్థి పరిటాల శ్రీరామ్‌ని ఆశీర్వదించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ మరో 70 రోజులలో రాష్ట్రంలో ప్రజారంజక ప్రభుత్వం రాబోతుందన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరి సమస్యలను నెరవేర్చడానికి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కాబోతున్నాడని తెదేపా నాయకులు అన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ ఐదేళ్లలోనే తొమ్మిది సార్లు కరెంటు చార్జీలు పెంచి ప్రజలపై మోయలేని భారం మోపిందని ఇంటి గుత్తలు ఏడాదికి 15% ద్వారా ఐదేళ్లలో 75% పెంచారని, పెట్రోల్,డీజిల్ ధరలు ఏరాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికంగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో నిత్యావసర సరుకుల ధరలు పెరిగి పోయాయన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ మాజీ చైర్మన్ చిగిచేర్ల ఒబిరెడ్డి, మహేష్ చౌదరి, గొట్లూరు శీ నా. చిగిచేర్లా రాఘవరెడ్డి, భీమనేని విజయ్ చౌదరి, రాంపూరం శీనా, నరసింహారెడ్డి, అమారా సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగేనాయక్ జన్మదిన వేడుకలు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** వైకాపా నాయకులు నాగేనాయక్ జన్మదిన వేడు కలను ఘనంగా నిర్వహించారు. 50వ సంవత్సరంలోకి అడుగెడుతున్న సందర్భంగా ఆయన జన్మదిన వేడుకలను వైకాపా శ్రేణులు పంచాయతీ కార్యాలయంలో, అలాగే ఆయన నివాసంలో ఘనంగా నిర్వ హించారు. అనంతరం వారు మాట్లాడుతూ గోరంట్ల పంచాయతీ చరిత్రలోనే అత్యంత అభివృద్ధి సాధించిన సర్పంచ్‌గా సరోజా నాగేనాయక్ నిలిచిందని, ఆమెకు భర్తగా అండదండ అందించి అభివృద్ధిలో ఎనలేని పాత్ర నిర్వహించారని వారన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంకర్ రెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ నూరుల్లా, మాజీ పట్టణ అధ్యక్షుడు శంకర్, సచివాలయ కన్వీనర్ సమరసింహారెడ్డి, చాపట్ల శివశంకర్‌రెడ్డి, రంగారెడ్డితో పాటు సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అప్రెంటిస్ విధానాన్ని రద్దు చేయాలి

**- స్కూల్ అసిస్టెంట్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నరోత్తమ రెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** అప్రెంటిస్ విధానాన్ని రద్దు చేయాలని స్కూలు అసిస్టెంట్ల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు నరోత్తమ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని కొత్తపేటలో గల పురపాలక బాలికల ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ క్యాలెండర్ లను విడుదల చేశారు. అనంతరం శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు అన్నం సుధాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ కృషి చేస్తుందని, ప్రతి సమస్య యూనియన్ తరపున ప్రభుత్వ అధికారులకు ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చి విశేష కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు హామీ ఇచ్చిన సిపిఎస్ రద్దు పరచాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం మేరీ వర కుమారి, ఉపాధ్యాయులు రాజేశ్వరి దేవి, తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా పాలనలో బీసీలకు అన్యాయం..

**– తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవాన్ని తీసుకొద్దాం**

**– బిసి జిల్లా అధ్యక్షులు రంగయ్య, కన్వీనర్ జయప్ప**

లేపాక్షి మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో వెనుకబడిన వర్గాల వారికి పూర్తి అన్యాయం జరిగిందని తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. మండల కేంద్రమైన లేపాక్షి లో శుక్రవారం నాడు జయహో బీసి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్, ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల నుండి అనేక సంఖ్యలో విచ్చేసిన బిసిలు, తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు భారీ ఊరేగింపుతో ఆర్ జె హెచ్ ఫంక్షన్ హాల్ కు వెళ్లారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ జయప్ప మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పాలనలోనే బీసీలు అభివృద్ధి చెందారన్నారు. బీసీలలో ఉప కులాల వారికి వృత్తి నైపుణ్యాన్ని పెంచుతూ వారికి అవసరమైన పనిముట్లు అందజేయడం జరిగింది అన్నారు. బిసి కార్పొరేషన్ల ద్వారా రుణాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇంటింటా ప్రతి టిడిపి నాయకులు,కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో హిందూపురం నియోజకవర్గంలో బీసీలు ఏకమై నందమూరి బాలకృష్ణను ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపిద్దామని పిలుపునిచ్చారు. బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు రంగయ్య మాట్లాడుతూ జయహో బీసీ కార్యక్రమం ద్వారా వెనుకబడిన వర్గాలందరూ ఐక్యతగా ఉండాలన్నదే ఈ కార్యక్రమం ఉద్దేశం అన్నారు. గతంలో



టిడిపి ప్రభుత్వం అమలు చేసిన పథకాలు నేడు అమలు చేయబోతున్న పథకాలను ఇంటింటా వివరించాలన్నారు. హిందూపురం వైయస్సార్ సిపి ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక రెడ్డి బీసీ కాదని ఉన్నత వర్గాలకు చెందినదని అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దీపిక బీసీ అని ప్రచారం చేస్తూ ఎన్నికల రంగంలోకి దింపడం ఎంతవరకు సమంజసం అన్నారు. బీసీలకు రాజ్యాధికారమే లక్ష్యంగా నందమూరి తారకరామారావు లక్ష్యం అన్నారు. రాష్ట్రం కష్టకాలంలో ఉన్నప్పుడు బడుగు బలహీన వర్గాల, పేద ప్రజల ఆశాజ్యోతి ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించి ఎంతోమంది బీసీలకు న్యాయం చేశారన్నారు. వెనుకబడిన వర్గాలందరూ ఐక్యతగా ఉంటూ వైకాపాను ఇంటికి పంపుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు గ్రీన్ పార్క్ నాగరాజు,బేవెనహల్లి ఆనంద్, కొల్లకుంట అంజనప్ప,రామాంజనమ్మ, సిరివారం కిష్టప్ప,పాండురంగప్ప,మారుతి ప్రసాద్, కిరికిర రాము, ఆనంద్ కుమార్, పరిమళ, శివశంకర్, కోడిపల్లి ఎంపీటీసీ గంగాధర్,వెంకటాపురం అబి, జనసేన నాయకులు లోకేష్,బాలాజీ, తెలుగుదేశం, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## హస్తకళలపై ఆరు రోజులపాటు శిక్షణ కార్యక్రమం

కదిరి, మేజర్ న్యూస్ : శుభయశ్రీ చీరల ఉత్పత్తి కంపెనీ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని శ్రీదత్త గార్డెన్‌లో హస్తకళల ప్రత్యక్ష ప్రదర్శన, అవగాహన కార్యక్రమము 6రోజు ల పారు నిర్వహించనుండగా, ఈ కార్యక్ర మాన్ని హస్తకళల సేవా కేంద్రం సహాయ సంచా లకులు




సత్యమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవ సాయ రంగం తర్వాత అత్యధిక మంది ప్రజలు హస్తకళా రం గం ద్వారా ఉపాధి పొందుతున్నారన్నారు. భారతీయ హస్తకళల ప్రాముఖ్యం గురించి ప్రజలలో తగిన అవగాహన కల్పించుటకు ఈ కార్యక్రమ్మాన్ని నిర్వహి స్తున్నామన్నారు. శుభయశ్రీ కంపెనీ చైర్ పర్సన్ పి.యశోద మాట్లాడుతూ కదిరిలోని మహిళా హస్తక ళాకారుల వికాసం కోసం శుభయశ్రీ కంపెనీ హస్తకళల అభివృద్ధి కమీషనరు వారి సౌజన్యంతో పలు కార్యక్రమాలు నిర్వహిస్తోందని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమములో రీసో న్స్ పర్సన్ లు వి.య స్.రెడ్డి, రాజేష్, జతీయ అవార్డ్ గ్రహీత శ్రీరాములు హస్తకళల ప్రాధాన్యతను గురించి చక్కగా వివరించారు. ఈ కార్యక్రమములో 20 మంది హస్తకళాకారులు తమ ఉత్పత్తుల తయారీపై ప్రత్య క్ష ప్రదర్శన నిర్వహిం చారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ స్మిత, అధ్యాపకులు సున్సెత్, నస్రీన్, సంతోషిని కళాకారులు యస్. అలీ, నిర్మల,రాధమ్మ తదితరులులతో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్జీఎఫ్ రాష్ట్ర జట్టుకు సాధనపాఠశాల క్రీడాకారిణి

కదిరి, మేజర్ న్యూస్ : గుంటూరు జిల్లా నరస రావుపేట నందు నిన్న ముగిసిన ఎస్ జి ఎఫ్ రాష్ట్ర స్థాయి బాలికల అండర్ 17 క్రికెట్ పోటీలలో అనంత పురం జిల్లా రన్నర్ కప్ సాధించగా, ఈ పోటీ లలో జిల్లా జట్టు తరపున పాల్గొన్న సాధన స్కూల్ క్రీడాకారిణి తేజేశ్వని విశేష ప్రతిభ కనబ రిచింది. జాతీయ పోటీ లలో పాల్గొనే ఆంధ్ర రాష్ట్ర జట్టుకు ఎంపిక అయినట్లు సాధన పాఠశాల హెడ్ మాస్టర్ సాదిక్ తెలిపారు. తమ పాఠశాల లో 7వ తరగతి



చదువుతున్న తేజేశ్వని బౌలింగ్ అల్ రౌండర్గా టోర్నీ మొత్తం నిలకడ అయిన ప్రతిభ కనబరచింది. జాతీయ స్థాయి పోటీలలో కూ డా విశేషంగా రాణిం చాలని సాధన పాఠశాల కరెస్పాండం ట్ గౌస్ పీర్, పీఈటీ సుధాకర్, సాధన క్రికెట్ క్లబ్ సభ్యులు, సీనియ ర్ క్రీడాకారులు, కోచ్ నజీర్ శుభాకాంక్షలు తెలిపారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన వైఎస్ఆర్సిపి నాయకులు

బుక్కపట్నం మేజర్ న్యూస్ : మండలం కేంద్రంలోని న్యూ ఎస్సీ కాలనీలో నివాస ముండే వైఎస్ఆర్సిపి కార్యకర్త కటారి రాము కుమారుడు రాజేష్ పుట్టుకతో వికలాంగుడు అనారోగ్యం కారణంగా శుక్రవారం ఉదయం మృతి చెందిన విషయం తెలుసుకున్న వైఎస్ఆర్సిపి నాయకులు వైస్ ఎంపీపీ రత్నాక రం పతంజలి పార్వతి ఎంపీటీసీ నీలూరి పద్మావతి



ఈశ్వర్ మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామ ర్శించి కొంత ఆర్థిక సహాయం అందించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ మాట్లాడుతూ జగన్ అన్న ప్రభుత్వం తరపున అందాల్సిన ప్రయోజనాలు అందజేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో బుక్కపట్నం మండల మైనార్టీ కన్వీనర్ ఖాదిర్ భాష బీసీ నాయకులు అగ్రహారం బాబు పాల్గొన్నారు.

## పంట సాగును పరిశీలించిన వ్యవసాయ అధికారి

నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వెలిచలమల, గౌకన పల్లి, మరికొమ్మదిన్నె గ్రామాలలోని పంట సాగును వ్యవసాయాధికారి లోకేశ్వర్ రెడ్డి పరిశీలించారు. మండల వ్యాప్తంగా సుమారు 4 వేల ఎకరాలలో పంటసాగు చేసినట్లు వ్యవసాయ అధికారి తెలిపారు. 80శాతం ఈ క్రాప్ బుకింగ్ చేశా మని, మిగిలిన రైతు లు ఈనెల



10వ తేదీ లోపు ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాలని, కంది పంటను ఈసారి ఆర్ బి కే కేంద్రాలలో క్వింటా 9200 తో ఏపీ సీడ్స్ వారి ఆధ్వర్యంలో కొనుగోలు చేయను న్నట్లు వ్యవసాయ అధి కారి పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు.

## నూతన మున్సిపల్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మదన్ కుమార్

కదిరి, మేజర్ న్యూస్ : ఎన్నికల బదిలీల్లో భాగంగా కదిరి మున్సిపల్ కమిషనర్ గా కిరణ్ కుమార్ శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. కదిరి పట్టణానికి చెందిన ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ సివి మదన్ కుమార్, న్యాయవాది సి.వి.కృష్ణమూర్తిలు మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్చం అందజేసి అభినంద నలు తెలియజేశారు.



## ఎమ్మార్వో కరుణాకర్‌కు బదిలీ వీడ్కోలు

బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం తాసిల్దారుగా పనిచేస్తున్న చిల్ల కరుణాకర్ ఎన్నికల బదిలీ కారణంగా కడప జిల్లా జమ్మలమడుగు



బదిలీ అయిన సందర్భంగా బుక్కపట్నం మండలం తాసిల్దార్ కార్యాలయంలో వీడ్కోలు సభను ఏర్పాటు చేశారు. ఈ సభలో ఎమ్మార్వో కరుణాకర్ శాలువాలతో సన్మానిం చి ఘనంగా సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ సార్ తాసిల్దార్ రామకృష్ణ మండల రెవెన్యూ అధికారులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## జేఎన్టీయూను సందర్శించిన పీర్ కమిటీ

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:**
జేఎన్టీయూ అనంతపురం విశ్వవిద్యాలయం నాక్ మాక్ పీర్ కమిటీ శుక్రవారం సందర్శించారు. ఈ కమిటీ అన్నా యూనివర్సిటీ, చెన్నై ప్రొఫెసర్ , నాక్ టి.త్యాగరాజన్ , ఆచార్య యం. జి. సేతు రామన్ మెంబర్ సెక్రటరీ , ఆచార్య యస్. ముత్తన్ అద్వర్యంలో మొదటగా జేఎన్టీయూ కాన్ఫరెన్స్ హాలులో రెక్టార్ ఆచార్య యం. విజయ కుమార్ అద్వర్యంలో సమావేశమయ్యారు. రెక్టార్ వర్సిటి వివరాలను ప్రజెంటేషన్ చేశారు చేశారు. ఈ సందర్భంగా రెక్టార్ ప్రజెంటేషన్ లో వివిధ క్రైటీరియా వివరాలను వివరించారు. ముఖ్యంగా సిలబస్ రూపకల్పన, కమ్యునిటీ సర్వీస్ ప్రాజెక్టు, ఇంటర్న్‌షిప్, (ఓ బి ఈ), ఓపన్ ఎలెక్టివ్స్, ఎం ఓ ఓ సి ఎస్ కోర్సులు, ప్రొఫిషనల్ ఎలక్టివ్స్, స్టూడెంట్ ప్యాకల్టీ నిష్పత్తి, ఉత్తీర్ణత శాతం, రీసెర్చ్, పరిశోధన పత్రాలు, పేటెంట్స్, అవార్డ్స్, అవార్డ్స్, రీసెర్చ్ గ్రాంట్స్, భోధన పద్దతులు, భోధనకు ఉపయోగించే సాధన, ప్లేస్ మెంట్స్, హైయ్యర్ ఎడ్యుకేషన్, ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్, ఎన్ బీఏ వంటి వివరాలను రెక్టార్ వివరించారు. అనంతరం నాక్ బృందం లైబ్రరీ, సి సి సి విభాగం, కెమికల్, సివిల్ విభాగం, మెకానికల్ విభాగం, హ్యూమానిటీస్ విభాగం, ఈ సీ ఈ విభాగం, సైన్సు బ్లాక్ ఎక్సామినేషన్ బ్రాంచ్, విభాగాలను సందర్శించి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం ప్రాజెక్టులు, మోడల్స్, సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో ఐ క్యూ ఏసి డైరెక్టర్ ఆచార్య జి.వి. సుబ్బారెడ్డి , యూనివర్సిటీ డైరెక్టర్లు ఆచార్య వి.సుమలత , ఆచార్య ఇ. కేశవ రెడ్డి , ఆచార్య కిరణ్మయి , ఆచార్య సి. శోభా బిందు గారు. ఆచార్య పద్మ సువర్ణ , ఆచార్య ఎ. సురేష్ బాబు , ఆచార్య బి. ఈశ్వర్ రెడ్డి , ఆచార్య యన్. విశాలి, ఆచార్య పి. సుజాత, ఆచార్య వి. చిత్ర , అనంతపురం కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య యస్.వి. సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఇ. అరుణ కాంతి , కళాశాలల, హెచ్ ఓ డిలు, డాక్టర్ కె. యఫ్. భారతి , భోధన సిబ్బంది, కోఆర్డినేటర్లు, అడహక్ సిబ్బంది పాల్గొన్నారు.

## మనస్తాపంతోనే ఇద్దరు యువతుల ఆత్మహత్య

**– జిల్లా అదనపు ఎస్పీ విజయభాస్కర్ రెడ్డి**

**శెట్టూరు, మేజర్ న్యూస్ :**
జిల్లాలోని సెట్టూరు మండలం యాటకల్లు గ్రామంలో ఇద్దరు యువతుల ఆత్మహత్య కలకలం రేపడంతో జిల్లా అదనపు ఎస్పి విజయ భాస్కర్ రెడ్డి శుక్రవారం సాయంత్రం



గ్రామానికి వెళ్లి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వారి కుటుంబ సభ్యులతో అడిగి తెలుసుకున్నారు. చుట్టుపక్కల వారితో సంఘటనకు సంబంధించి వివరాలను సేకరించారు. అనంతరం ఆయన మీడియా సమావేశాన్ని నిర్వహించారు. యాటకల్లు గ్రామంలో శుక్రవారం ఉదయం జ్యోతి (20) రూప (18) అనే ఇద్దరు యువకులు తమ ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగిందన్నారు. తమ తల్లి కిడ్నీ సమస్యతో బాధపడుతుండడం, చిన్న కుమార్తె జ్యోతి మూర్ఛ వ్యాధితో బాధపడుతున్న నేపథ్యంలో మనస్థాపంతో వారు శుక్రవారం తమ ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సంఘటనకు సంబంధించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోండి..

**– విశ్వకర్మ కోఆర్డినేటర్ బద్రి**



హిందూపురం మేజర్ న్యూస్:– చేతివృత్తులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ప్రతి ఒక్కరు విశ్వకర్మ యువజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని హిందూపురం అసెంబ్లీ విశ్వకర్మ కోఆర్డినేటర్ కేఎల్ బద్రి పేర్కొన్నాడు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో కేంద్రం బిజెపి ప్రభుత్వం చేతి వృత్తులపై ఆధారపడి జీవనాన్ని సాగిస్తున్న వారి ప్రయోజనాల కోసం విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ పథకం ద్వారా 18 రకాల చేతి వృత్తి పనులు చేసే వారికి తాము చేసే పనులలో ఉన్నతమైన నైపుణ్యత కొరకు శిక్షణ తరగతులు నిర్వహించి,లక్ష రూపాయల నుండి మూడు లక్షల రూపాయలు వరకు రుణ సదుపాయం కల్పిస్తున్నారని, ప్రతి ఒక్కరూ పీఎం విశ్వకర్మ పథకాన్ని సద్వియోగం చేసుకొని, చేతి వృత్తి పనివాళ్ళు లబ్ధి పొందాలని తెలిపారు. ఈ పథకాన్ని నమోదు చేసుకోవడానికి 10/2/2024 సమయము ఉందని ,స్థానిక సి ఎస్ సి సెంటర్ కి వెళ్లి ఈ పథకాన్ని నమోదు చేసుకోవాలన్నారు.

# ఉపాధి హామీ కూలీకి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డి దే : మంత్రి పెద్దిరెడ్డి

**అగళి మేజర్ న్యూస్:** పేదరికాన్ని కొలబద్ధంగా తీసుకొని సామాన్య కార్యకర్తకు అండగా నిలిచి మడకశిర నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఈరలక్కప్పను గెలిపించుకోవాలని సీఎం జగన్ మోహన్ రెడ్డి పంపారని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆర్కే కళ్యాణమండపం లో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్సిపి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తొలుత రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటిసారిగా అగళి కి వచ్చిన పెద్దారెడ్డి రామచంద్రారెడ్డికి ఘన స్వాగతం లభించింది పూలమాలలు, బాణ సంచాలు పేల్చుతూ డప్పులతో అగళి మండల వైకాపా నాయకులు కార్యకర్తలు ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా పనిచేసి ఎమ్మెల్యేగా ఈర లక్కప్పను, హిందూపురం పార్లమెంట్ అభ్యర్థిగా జోలదరాశి శాంతను గెలిపించుకోవాలని సూచించారు. ప్రభుత్వం నిర్మించిన ఇంటిలో నివసిస్తూ రోజువారి దినసరి కూలీ కెళుతూ ఉపాధి హామీ కూలీ పనులకు వెళుతూ, భార్యా పిల్లలు లేక ఒంటరిగా జీవిస్తున్న ఈర లక్కప్ప వాజ్ పే యి మాదిరి మడకశిర నియోజకవర్గానికి సేవలు అందిస్తాడని అన్నారు. అగళి మండల వ్యాప్తంగా ఈ ఐదేళ్ల కాలంలో ప్రజలకు డైరెక్టుగా సంక్షేమ పథకాల





కోసం దాదాపు రూ.239కోట్లు అందజేయడం జరిగిందన్నారు. అదేవిధంగా దాదాపు 26 కోట్లు అభివృద్ధి కార్యక్రమానికి మండలంలో ఖర్చు చేసినట్లు మంత్రి తెలిపారు. కొత్తగా 6 విద్యుత్ సబ్ స్టేషన్లు మంజూరయ్యాయని, వీటిని మడకశిర నియోజకవర్గం లోనే ఏర్పాటు చేస్తామన్నారు.

అగళి మండలంలోని ఆలూడీ పంచాయతీలో నూతన విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేస్తామన్నారు కన్వీనర్ మహేంద్ర మండలం లోని ప్రధాన పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా అగళి మండలానికి ఖాళీగా ఉన్న విద్యుత్ అధికారిని నియమించడం తోపాటు, అగళి నుంచి పుట్టపర్తికి ఆర్టీసీ బస్సును, మండలంలో ఉన్న వాల్టా చట్టాన్ని ఎత్తివేయడానికి, నియోజకవర్గంలోని అన్ని చెరువులను కృష్ణా నీటితో నింపడానికి,టిటిడి కళ్యాణ మండపం మంజూరుకు, ప్రభుత్వ జూనియర్ కళా శాల మంజూరుకు తదితర సమస్యలను సీఎం జగ న్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరస్కరిస్తానని హామీ ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మడకశిర నియోజకవర్గం లో వైసీపీ జెండా ఎగరేస్తామని ఆయన స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీకి పట్టం కట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిద్ధం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశానికి ఎంపీపీ రేణుకతో పాటు టికెట్ దక్కని ఎమ్మెల్యే తిప్పేస్వామి సమావేశా నికి డుమ్మా కొట్టారు. ఈ కార్యక్రమంలో పోకుల అశోక్ కుమార్,ఎమ్మెల్యే అభ్యర్థి ఈర లక్కప్ప,ఎంపీ అభ్యర్థి జోలధరాశి శాంత,జడ్పీ చైర్మన్ గిరిజమ్మ, జడ్పిటిసి అనంతరాజు, హెచ్‌బి . నరసే గౌడ్,రవి శేఖర్ రెడ్డి,నళిని గంగుల భానుమతి, గోవర్ధన్ రెడ్డి, జిబి శివకుమార్,కన్వీనర్లు స్టూడియో శ్రీనివాస్, మహేంద్ర, హర్షవర్ధన్ రెడ్డి,తోనసనపల్లి లలితమ్మ, డ్రైవర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# వైకాపా ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి..

– వచ్చేది ప్రజలకు మేలు చేసే చంద్రన్న ప్రభుత్వం

**– భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ మంత్రి పరిటాల సునీత**

రాప్తాడు, మేజర్ న్యూస్ : వైకాపా ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని.. మరో మూడు నెలల్లో ప్రజలకు మంచి చేసే ప్రభుత్వం వస్తుందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా అనంతపురం రూరల్ మండల పరిధిలోని ఆర్ఎన్ఆర్ కాలనీ, సిండికేట్ నగర్ లోని అనంతపురం –ఉరవకొండ మెయిన్ రోడ్డు కుడివైపు, రామకృష్ణపురం కాలనీలలో ఆమె పర్యటించారు. స్థానిక, మండల నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి మినీ మేనిఫెస్టో కు సంబంధించిన కరపత్రాలను అందజేశారు. అలాగే ఏ ఇంట ఎంత మందికి పథకాలు అందుతాయి. దాని ద్వారా ఎంత లబ్ధి జరుగుతుందన్నది వివరించే ప్రయత్నం చేశారు. అన్ని వర్గాలను దృష్టిలో ఉంచుకుని మినీ మేనిఫెస్టో రూపొందించారని ఈ సందర్భంగా సునీత తెలిపారు. ముఖ్యంగా మహిళలకు ఉపయోగపడే విధంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ప్రతినెల 1500 సాయం, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ అమ్మకు వందనం కార్యక్రమం వంటివి తీసుకొస్తున్నట్లు తెలిపారు. అలాగే రైతులకు ప్రతి ఏటా 20 వేల రూపాయలు పెట్టుబడి సాయం, నిరుద్యోగులకు ప్రతినెలా నిరుద్యోగ భృతి రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లోనూ పరిశ్రమలు తీసుకువచ్చి ఉద్యోగాలు కల్పన వంటివి ఉన్నట్లు తెలిపారు. మరోవైపు బీసీల కోసం ప్రత్యేక రక్షణ చట్టాన్ని కూడా తీసుకొస్తున్నట్లు వివరించారు. ఈ



సందర్భంగా సునీత మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో కేవలం కొంతమందికి మాత్రమే సంక్షేమ పథకాలు అందించి అందరికీ ఏదో లబ్ధి చేసినట్లు ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. సీఎం జగన్ రైతులకు ఇన్సూరెన్స్, మహిళలకు ఆసరా పంపిణీ పేరుతో జిల్లాకు వచ్చి బటన్ నొక్కి వెళ్లారని.. చాలామందికి డబ్బులు పడలేదన్నారు. పైకి మాత్రం అందరికీ డబ్బు వేసుకుంటున్నట్లు ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. ఇలాంటి మోసపూరిత మాటలతో ఇంకా ఎన్ని రోజులు ప్రజలను మభ్య పెడతారని ఆమె ప్రశ్నించారు. మరో రెండు నెలల్లో ఎన్నికలు రాబోతున్నాయని ప్రతి ఒక్కరూ ఆలోచించి నిర్ణయం తీసుకోవాల్సిన సమయం వచ్చిందన్నారు. కచ్చితంగా వచ్చే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెబుతారని సునీత అన్నారు.

## పింఛన్ల పెంపుతో
# పెరిగిన జీవన ప్రమాణాలు

– ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ఎటువంటి ఆధారం, ఆదాయం లేని నిరు పేదలకు సామాజిక భద్రత కల్పించడానికి వైకాపా ఇచ్చిన హామీ మేరకు పింఛన్ల సొమ్ము పెంచడం జరిగిందని, తద్వారా పేదలు గ్రామీ ణ ఆర్థిక వ్యవస్థలో ప్రజల జీవన ప్రమా ణాలు పెరిగాయని, ప్రజా సంక్షేమానికి కట్టు బడి ఉన్న వైకాపాకు అండగా నిలవాలని మండల పరిధిలోని అడవి బ్రాహ్మణపల్లి తాండా పంచాయతీలో శుక్రవారం నిర్వహిం చిన ప్రచార కార్యక్రమం లో ధర్మవరం శాసన సభ్యులు కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి తెలి పారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి, పారదర్శక పాలనా అందించా లన్న లక్ష్యంతో గ్రామ సచివాలయాల వ్యవస్థ, వాలంటీర్ల వ్యవస్థను చేపట్టడం జరిగిందని తద్వారా ప్రభుత్వ సంక్షేమ పథ కాలు అందుకొని నిజమైన లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహిస్తున్నామన్నారు. సంక్షేమ పథకాల పంపిణీలో ఎటువంటి అక్రమాలకు తావు లేకుండా నేరుగా లబ్ధిదా రులకి సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. వైకాపా పాలనలో అందించిన సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాల ను ఇంటింటా ఆయన వివరించారు. ప్రజా సంక్షేమం కోసం పాటు పడుతున్న వైకాపాకు రానున్న ఎన్నికలలో అండగా నిలచి అఖం డ మెజారిటీ అందిం చాలని కోరారు. అనంతరం గ్రామ సచివాల య పరిధిలో చేపట్టిన అభివృద్ధి పథకాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటి సి తిరుమలసేవే నాయక్, ఏబిపల్లి తండా సర్పంచ్ కుల్లాయప్ప నాయక్, మండల కన్వీనర్ సివి నారా యణరెడ్డి, సీనియర్ నాయకులు ఇందు కూరు నారాయణరెడ్డి, గ్రామ సచివాలయ కార్యదర్శి భాస్కర్, ముదిగుబ్బ సర్పంచ్ లక్ష్మీదేవి చెంద్రా యుడు, మర్తాడు సర్పంచ్ శివారెడ్డి, కోటేశ్వర్ రెడ్డి, దొరికిల్లు చంద్ర, ఈదులపల్లి కృష్ణారెడ్డి, జ్యోతి రెడ్డి రామిరెడ్డి, రఘునాథ్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, దొరిగల్లు ఉపసర్పంచ్ అంజి, కో ఆప్షన్ మెం బర్ చిన్న బాలముని, శ్రీనాథ్ గౌడ్, ప్రతాప్ రెడ్డి,పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# విధులతో పాటు ఆరోగ్యంపై దృష్టి సారించండి

– " డీ మొబలైజేషన్ " ముగింపు కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్

– ప్రజలకు మెరుగైన సేవలందించాలని పిలుపు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఆరోగ్యంగా ఉంటేనే ఏదైనా చేయగల్గుతామని... విధులతో పాటు ఆరోగ్యంపై దృష్టి సారించాలని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పిలుపునిచ్చారు. జిల్లా సాయుధ పోలీసు బలగాలకు రెండు వారాల పాటు నిర్వహించిన " డీ మొబలైజేషన్ " కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. స్థానిక పోలీసు పరేడ్ మైదానంలో నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా... పరిశీలన వాహనంపై వెళ్లి ఏ.ఆర్ ప్లటూన్లను పరిశీలించారు. ఆతర్వాత ప్లటూన్ల నుండీ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఈరోజు పరేడ్ అద్భుతంగా నిర్వహించడం చాలా సంతోషం. ఇలాంటి పరేడ్ ను మునుపెన్నడూ చూడలేదన్నారు. మంచి ఆహారం వేళకు తీసుకోవాలని... యోగాసనాలు, ఎక్సర్సైజులు క్రమం తప్పకుండా చేయాలన్నారు. మనకు వచ్చే జీతాన్ని ఏమాత్రం వృథా చేయకుండా ప్రస్తుత అవసరాలకు వినియోగించడంతో పాటు ముమ్ముందు భవిష్యత్తుకు దాచు కోవాలన్నారు. ఉద్యోగంతో పాటు కుటుంబానికి ప్రాధాన్యత ఇవ్వాలని... కుటుంబ





సభ్యుల నిర్ణయాలతో ముందుకెళ్లాలని సూచించారు. జిల్లా ఏ.ఆర్ విభాగానికి ప్రత్యేకత ఉందన్నారు. సాధారణ బందోబస్తు విధుల నుండీ శాంతిభద్రతల సమస్యల వరకు ఏ.ఆర్ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారు. జిల్లా ప్రశాంతంగా ఉంచడంలో సివిల్ పోలీసులతో పాటు ఏ.ఆర్ విభాగం పని చేస్తూ కుడి భుజంగా నిలిచారన్నారు. సమిష్టిగా కష్టించి రానున్న రోజుల్లో మరింత యూనిటీతో పని చేద్దామన్నారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఆర్ విజయ భాస్కర్ రెడ్డి, ఎ.హనుమంతు(ఏ.ఆర్), డీఎస్పీలు బి.శ్రీనివాసులు, సీఎం గంగయ్య, బి.వి.శివారెడ్డి, జి.మునిరాజ (ఏ.ఆర్), డీసీఆర్బీ సి.ఐ విశ్వనాథ చౌదరి, ట్రాఫిక్ సి.ఐ నారాయణరెడ్డి, ఆర్.ఐ లు హరికృష్ణ, రాముడు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్‌నాథ్, సుధాకర్‌రెడ్డి, గాండ్ల హరినాథ్, తేజ్ పాల్, నాగరాజు, ఆర్ఎస్ఐలు బాలాజీ నాయక్, ప్రవీణ్ కుమార్, మగ్బుల్, రమేష్ నాయక్, ఏ.ఆర్‌సిబ్బందిపాల్గొన్నారు.

### పట్టుపురుగుల పెంపకంలో

# నూతన యాజమాన్య పద్ధతులు పాటించాలి

**-షేక్షానుపల్లిలో పట్టుపురుగుల పెంపకంపై రైతులకు అవగాహన**





**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టుపురుగుల పెంపకంలో నూతన యాజమాన్య పద్ధతులు పాటిస్తే మేలైన ఆదాయం సమకూరే అవకాశం ఉందని, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకొని మల్బరీ తోట పెంపకం వైపు రైతులు తమ దృష్టిని సారించాలని జిల్లా పట్టు పరిశ్రమ శాఖ అధికారి ఆంజనేయులు, సెరికల్చర్ అధికారి ఓబులేసు, మండల వ్యవసాయ అధికారి శుభకర్ అవగాహన కల్పించారు. షేక్షానిపల్లి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి శుభకర్, సెరికల్చర్ అధికారి ఓబులేసు తో జిల్లా పట్టు పరిశ్రమ శాఖ అధికారి ఆంజనేయులు శుక్రవారం పట్టుబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా పట్టు పురుగు పెంపకంలో పాటించవలసిన మెలుకువలు, నూతన యాజమాన్య పద్ధతులు తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. 5ఎకరాల వ్యవసాయ భూమి కలిగిన రైతులు మల్బరీ తోటల పెంపకానికి ముందుకొస్తే అలాంటి రైతులకు ప్రభుత్వం నుంచి ఎన్నో రకాలుగా ప్రోత్సాహకం అందుతుందని తెలిపారు. ఒక ఎకరా మల్బరీ తోట పెంపకానికి ఎస్సీ, ఎస్టీ రైతులకు రూ.22,500లు, బీసీ, ఓసి లకు రూ.18,750ల సాయం అందజేస్తుందని చెప్పారు. ఐదెకరాల మల్బరీ సాగుకు మాత్రమే ప్రభుత్వ ప్రోత్సాహకం వర్తిస్తుందని గుర్తు చేశారు. మొదటి రకం షెడ్డు ఏర్పాటుకు ఎస్సీ, ఎస్టీ రైతులకు రూ.3,60,000లు, బీసీ, ఓసి రైతులకు రూ.3,00,000ల చొప్పున విడతల వారీగా చెల్లిస్తుందన్నారు. రెండవ రకం షెడ్డు నిర్మాణానికి ఎస్సీ, ఎస్టీ రైతులకు రూ.2,70,000లు, బీసీ, ఓసి రైతులకు రూ.2,25,000ల సాయం ప్రభుత్వం నుంచి అందుతుందని చెప్పారు. ఒకటో రకం షెడ్డు పెంపక పరికరాలకు ఎస్సీ, ఎస్టీ రైతులకు రూ.67,500లు, బీసీ, ఓసి రైతులకు రూ.56,250ల చొప్పున ప్రభుత్వం నుంచి సాయం అందుతుందన్నారు. రెండో రకం షెడ్డు పెంపక పరికరాలకు ఎస్సీ, ఎస్టీ రైతులకు రూ.45,000ల, బిసి, ఓసి రైతులకు రూ.37,500ల ప్రోత్సాహకం అందుతుందన్నారు. షెడ్డు పరిశుభ్రత తదితర చర్యలకు ఎస్సీ, ఎస్టీ రైతులకు రూ.4,500లు, బిసి, ఓసి రైతులకు రూ.3,759ల, ఆర్గానిక్ మాన్యువల్ ఎస్సీ, ఎస్టీ, ఓసి రైతులకు రూ.5,000ల చొప్పున ప్రభుత్వం సాయాన్ని అందిస్తుందని తెలిపారు. ఏపీ పరిధిలోని పట్టుగూళ్ల మార్కెట్లో పట్టు అమ్మకాల్లో ప్రతి కిలో కు రూ.50లు ఇన్సెంటివ్ ప్రభుత్వం ఇస్తుందన్నారు. పట్టు పరిశ్రమ శాఖ ద్వారానే కాకుండా ఉపాధి హామీ నుంచి కూడా మరిన్ని పథకాలు ఐదు ఎకరాల లోపు గల రైతులకు వర్తిస్తుందని సూచించారు. ప్రస్తుతం మార్కెట్ ధరలు ఆశాజనకంగా ఉన్నాయని మల్బరీ సాగు చేయడం వల్ల ఒక ఉద్యోగిలాగా ప్రతినెల జీతం తీసుకునే సదవకాశం రైతులకు ఉంటుందని జిల్లా సెరికల్చర్ అధికారులు రైతులకు పిలుపునిచ్చారు. మండల వ్యవసాయ అధికారి శుభకర్ మాట్లాడుతూ రైతులు మల్బరీ తోటల పెంపకానికి ముందుకు రావాలని, అలాంటి వారికి ప్రభుత్వం నుంచి అన్ని విధాల సహకారం ఉంటుందని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లింగన్న, ఎంపీటీసీ రామలింగప్ప, ఆర్ బి కే సిబ్బంది చిక్కన్న, గోపాల్ నాయక్, సురేష్ నాయక్, వన్నప్ప, ఉష, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ప్రజ్ఞా వికాస్ పరీక్షను జయప్రదం చేయండి

**- ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నామాల నాగార్జున**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా వికాస్ పరీక్షను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నామాల నాగార్జున పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో పరీక్ష పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం నామాల నాగార్జున మాట్లాడుతూ త్వరలో పదవ తరగతి విద్యార్థులకు జరగబోయే పబ్లిక్ పరీక్షలను దృష్టిలో ఉంచుకొని, విద్యార్థులకు అవగాహన రావడానికి పరీక్షలంటే భయం పోవడానికి భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో ఈ నెల 4 తేదీన పట్టణంలోని శ్రీ వాసవి బాలికల జూనియర్ కళాశాలలో పదవ తరగతి నమూనా పరీక్ష నిర్వహిస్తున్నా మనీ తెలిపారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా ఉన్నటువంటి పదవ తరగతి విద్యార్థి,విద్యార్థినీయులు అందరూ ఈ పరీక్షకు హాజరై జయప్రదం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కనుమ దామోదర్, నాయకులు మహేష్, సాయి పాల్గొన్నారు.

## సచివాలయ విఆర్ఓ జన్మదిన వేడుకలు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఎర్రగుంటలో గల 25వ సచివాలయంలో విఆర్ఓ గా విధులు నిర్వహిస్తున్న శిరీష జన్మదిన వేడుకలను అవార్డు కౌన్సిలర్ మేడాపురం వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకు న్నారు. ఈ సందర్భంగా మేడాపురం వెంకటేష్ మాట్లాడుతూ సచివాల యాలలో గల ఉద్యోగస్తులు అందరూ కూడా నిరంతర కృషితో ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నారని, ఇందులో భాగంగా వీఆర్వో శిరీష జన్మదిన వేడుకలను సచివాలయంలో నిర్వహించడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. తదుపరి శిరీష మాట్లాడుతూ నా జన్మదిన వేడుకలు తల్లిదండ్రులతో సమానమైన సచివాలయంలో నడుపుకోవడం నాకు చాలా సంతోషంగా ఉందని, మరిన్ని సేవలు మా వార్డు ప్రజలకు నిరంతరం సేవలు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

### జగనన్న పాలన

# చరిత్రాత్మకం

**– నియోజకవర్గ సమన్వయకర్త వీర**



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : రాష్ట్ర రాజకీయ చరిత్రలో జగనన్న పరిపాలన చారిత్రాత్మక మని, సువ ర్ణాక్షరాలతో లిఖించబడుతుందని వైఎస్సార్సీపీ శింగనమల నియోజక వర్గ సమన్వయకర్త ఎం. వీరాంజ నేయులు అన్నారు. బుక్కరాయ సముద్రం మండల పరిధిలోని పి. కొత్తపల్లి, పసులూరు, దండువారిపల్లి, ఏడావులపర్తి, ఓబుళాపురం, వడి యం పేట, పొడరాళ్ళ, బి.కొత్తపల్లి, రేగడికొత్తూరు, గోవిందంపల్లి, భద్రంపల్లి, బోయకొట్టాల, కొట్టాలపల్లి, గ్రామాల్లో రెండవ రోజు ఎం. వీరాంజనేయులుతో కలసి ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబ శివారెడ్డి పర్యటించారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దీవెనలతో, ఆలూరు దంపతులు, వైఎస్సార్సీపీ నాయకుల సహకారంతో నియోజకవర్గ సమన్వయకర్తగా అధిష్టానం నియమించిందని పార్టీ తమ మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా, నాయకులను కార్యకర్తలను కలుపుకొని అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని మళ్లీ జగనన్నని ముఖ్యమంత్రిని చేసుకోవటానికి కలిసికట్టుగా కృషి చేద్దామని గ్రామాల్లోని నాయకులు, కార్యకర్తల ఇళ్లకు వెళ్లి సమన్వయకర్త విన్నవించు కున్నారు. తనను ఆశీర్వదించి గెలిపించాలని విజ్ఞప్తించారు.వీరాంజియులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసి.. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు ప్రతి కష్టంలో తానున్నానని భరోసాని కల్పించిన ఏకైక ముఖ్యమంత్రి మన జగనన్న అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి మండల సీనియర్ నాయకులు రమణారెడ్డి, మాజీ సర్పంచ్ సాకే నారాయణస్వామి,జంతులూరు లక్ష్మి రెడ్డి, జడ్పిటిసి భాస్కర్, వైస్ ఎంపీపీ పగడాల రాంగోపాల్ పూల నారాయణస్వామి, నాగలింగారెడ్డి, మాజీ జెడ్పిటిసి కొండన్న, నందినేని మల్లి,అనంతవేంకటరెడ్డి, గంగరాజు,లక్ష్మి నారాయణ, సుబ్బరాయుడు వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళుతున్న ఎస్సైను, నూతన ఎస్సై గురుప్రసాద్‌ను కలిసిన వైసిపి నాయకులు



**డి హిరేహల్, మేజర్ న్యూస్ :** ఇన్ని రోజులు భాధ్యతయుతతో పని చేసి మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజల మధ్య శాంతియుత వాతావరణం ఏర్పాటు చేసిన ప్రజల అందరి మన్నపలు పొంది బదిలీ పై వెళుతున్న డి.హిరేహాల్ సబ్ ఇన్స్పెక్టర్ రంగడు యాదవ్‌ను ఆయన కార్యాలయంలో మండల వైసిపి నాయకులు కలిసి శాలువ కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మీరు ఎక్కడ ఉన్న ఇదే పద్దతిలో విధులు నిర్వర్తించి ఇంక ఉన్నత పదవులు పొంది, కుటుంబ సభ్యులతో ఎల్లకాలాలు పాటు సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆ దేవుణ్ణి కోరుతూ వీడ్కోలు పలికారు. అదేవిధంగా డి.హిరేహాల్ మండల వైసిపి నాయకులు మండల నూతన సబ్ ఇన్స్పెక్టర్‌గా నియమితులైన గురుప్రసాద్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువ కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైసిపి ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు శ్రీ ఏర్రిస్వామి, గోవింద, మండల వైసిపి నాయకుడు తొండే వెంకటేశ్, సింగాడి మంజు తదితరులు పాల్గొన్నారు.

## రైలు కిందపడి వ్యక్తికి తీవ్ర గాయాలు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్,** రైలు కిందపడి వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన చోటుచేసుకుంది. గత 17 ఏళ్ల నుంచి పుట్టపర్తి లో ఉంటూ మధ్యప్రదేశ్ కు చెందిన హరి శంకర్ ఝా అనే వ్యక్తి జీవనం సాగిస్తున్నాడు. గురువారం ఉదయం రైలులో ప్రయాణిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు కింద పడడంతో తీవ్ర గాయాల పాలయ్యాడు. దీంతో అతనిని రైల్వే పోలీసులు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. అతని పేరు హరి శంకర్ ఝా అని తాను ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్లో పనిచేసేవాడని తన ఊరు జబల్పూర్, న్యూ శోభ పురని తెలిపాడు. గత కొన్నేళు గా పుట్టపర్తిలో ఉంటూ స్వామి సేవ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు వెల్లడించాడు. అతనిని గుర్తుపట్టి వారి కుటుంబ సభ్యులకు చేరవేయాలని పోలీసులు కోరారు.

## పెండింగ్ అలవెన్సులు అమలు..



కదిరి, మేజర్ న్యూస్ : ఆర్టీసీ లోని ఉద్యో గులకు నైట్,డే అవుట్ భత్యాలు రోజుకి రూ.150నుండి రూ. 400 వరకు రోజుకి ఇవ్వా ల్సి ఉండగా, ప్రభు త్వం లోకి విలీనం అయి దాదాపు 4 సంవత్సరాలు అవుతున్న అమలకు నోచు కోలేదు. ఈ విషయాన్ని 30న ఆర్టీసీ అధికారులతో రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.రమణారెడ్డి, ప్రధానకార్యదర్శి వై.శ్రీనివాసరావులు ఒప్పించి, ఈ నెల జీతం తో పాటు ఇచ్చేం దుకు ఉత్తర్వులు ఇప్పించారు. ఈ మేరకు ఒక్కొ ఉద్యోగికి అదనంగా రూ.5000 లు వరకు పొందవచ్చును. ఇది మిని పేస్కేల్ గా ఉద్యోగులు అనేక డిపోలలో సంబరాలు చేసుకున్నారు. అలాగే వేతనసవరణ 2017 అరియర్స్, బకా యిలు విడుదల, విద్యార్హతలు సడలించి, ఎ.ఎ.ఎస్ పదో న్నతులు కల్పించుట, ఉత్తమ వైద్యసేవలు, రిటైర్డు, సర్వీసులో చని పోయిన ఉద్యోగుల చివరి మొత్తాల పరిష్కారము, గ్యారేజి ఉద్యోగులకు ఇన్సెం టివ్ సమస్య పరిష్కా రం చేసినట్లు ఎన్ఎం యు రాష్ట్ర ఉపాధ్య క్షుడు హరిమోహన్ తెలిపారు. ప్రభుత్వం లోకి విలీనం అయిన తదుపరి ఇంత పెద్దఎ త్తున ఉద్యోగులకు ప్రయోజనం కల్పించిన ఏకైన అసోషియేషన్ ఎన్ఎంయునే నని హరిమోహన్ తెలిపారు.

## సంసిద్ స్కూల్ ప్రిన్సిపాల్, మేనేజ్మెంట్ పై కేసు నమోదు చేయాలి

**– అంబేద్కర్ విగ్రహం వద్ద ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు ధర్నా**




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం నగరంలో సంసిద్ ఇంటర్నేషనల్ స్కూల్లో జరిగిన ఘటనపై జిల్లా కలెక్టర్, విద్యాశాఖ ఆర్జెడి స్పందించాలని ఏఐఎస్ఎఫ్ ,ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రమణయ్య కుల్లాయిస్వామి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్ మాట్లాడుతూ నగరంలో సంసిద్ ఇంటర్నేషనల్ స్కూల్లో సంఘటన జరిగి దాదాపు వారం రోజులు కావస్తున్న విద్యాశాఖ అధికారులు స్పందించలేదని మండిపడ్డారు. లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేసి విద్యార్థులకు చదువు నేర్పించడానికి లేక విద్యార్థులను చావబాద డానికి చేర్పించారని ప్రశ్నించారు. స్కూల్ ను ఒక బారు కేంద్రంగా మార్చి ప్రతిరోజు మద్యం సేవిస్తూ విద్యార్థులను తనకు ఇష్టానుసారం కొట్టడం జరిగిందన్నారు. డిప్యూటీ డిఈఓ ఎంక్వయిరీ చేసినప్పుడు విద్యార్థులు తమ బాధను పూర్తిగా తెలియజేశారని తెలిపారు. లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేసే దాని మీద ఉన్న శ్రద్ధ విద్యార్థులు పడుతున్న బాధలు మీద ఎందుకు స్కూల్ మేనేజ్మెంట్ కు లేదని మండిపడ్డారు. ఓకే భవనంలో అమ్మాయిలు అబ్బాయిల వసతిగృహం నిర్వహిస్తున్న జిల్లాలో ఉన్న విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు.లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ఉమా మహేష్ ,వంశీ, మంజునాథ్ ,రారాజు ,హరికృష్ణ, విశ్వనాథ్, ఎస్ఎఫ్ఐ నాయకులు సిద్దు, గిరి, భీమేష్ సోము తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగ వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అమలు చేస్తు న్న రైతాంగ వ్యతిరేక విధానాల వలన దేశానికి అన్నం పెట్టి అన్నదాత దుర్భర పరిస్థి తులు ఎదుర్కొంటున్నారని, వ్యవ సాయం గిట్టుబాటు కాక రుణ భూమిలో చిక్కుకొని అకాల మరణాలకు గురి అవుతున్నారని సిపిఐ పార్టీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జేవి రమణ వా పోయా రు. దేశంలో 80శాతం పైగా ప్రజలు వ్యవ సాయ, వ్యవసాయ ఆధారిత రంగాలలో జీవనం సాగిస్తున్నా రన్నారు. కార్పొరేట్ వ్యవస్థకు అండగా నిలుస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వలన రైతాంగ సమస్య లు నానాటికి పెరిగిపోతున్నాయన్నారు. వ్యవసాయం గిట్టుబా టు కాక రైతులు వలస కూలీలుగా మారుతున్నారన్నారు. రైతాంగ వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్న ప్రభుత్వా లను బుద్ధి చెప్పేలా పోరాడాల న్నారు. అనంతరం జేవి రమణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య ఆధ్వర్యంలో మండల రైతు సంఘం అధ్యక్షునిగా డాబా రామకృష్ణ, ప్రధా న కార్యదర్శిగా అమ ర్నాథ్ చౌదరి, గౌరవ అధ్యక్షులుగా కృష్ణ య్య కమిటీ సభ్యుల ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ కార్యక్ర మంలో మండల కార్య దర్శి శ్రీనివాసులు, తిప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాలుగో రోజుకు చేరిన భవన కార్మికుల రిలే నిరాహార దీక్ష

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని భవన నిర్మాణ కార్మికులకు ఇంటి స్థలాలతో పాటు ఇల్లు నిర్మించి ఇవ్వా లని మండల కేంద్రం లోని తాసిల్దార్ కార్యా లయం వద్ద భవన నిర్మాణ కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు చేరుకున్నారు. భవన నిర్మాణ కార్మికులు గూడు ఎ ళ్ల తరబడి ఇళ్లలో నివాసం ఉంటున్నారని కార్మికులకు ఇంటి స్థలాలతో పాటు ఇల్లు మంజూరు చేయాలని గత నాలుగు రోజు లుగా రిలే నిరాహార దీక్షలు చేయడం జరు గుతుందని సిఐటియు నాయకులు శ్రీరాములు, కులాయప్ప పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారులు ప్రభుత్వం స్పందించి తమకు ఇంటి పట్టాలతో పాటు ఇళ్ళను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.



## ఉపయోగం లేని మధ్యంతర బడ్జెట్ : సీపీఐ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశ పెట్టిన మధ్యంతర బడ్జెట్ ఎవరికి ఉపయోగం లేదని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర్ రెడ్డి భవన్లో ఆపార్టీ నాయకులతో కలసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. జాఫర్ మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ వస్తున్న నేపథ్యంలో ఎవ్వరికీ ఉపయోగం లేని మధ్యంతర బడ్జెట్ను కేంద్రం ప్రవేశ పెట్టడం సిగ్గుచేటన్నారు. బీజేపీ పాలనలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న 25 వేల కోట్ల మంది ఉన్నత స్థితికి వచ్చారని సాక్షాత్తు కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ చెప్పడం హాస్యాస్పదమన్నారు. ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ,నిరుద్యోగ సమస్య పరిష్కారం చేస్తామని నమ్మబలికి అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం పదేళ్ళ కాలంలో ఇవ్వాల్సిన 20 కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని సూటిగా ప్రశ్నించారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గత బడ్జెట్లో 60 వేల కోట్లు ప్రవేశపెట్టారని బడ్జెట్ లో ఏ విధమైన మార్పు లేకపోవడం దారుణమన్నారు. రాష్ట్రానికి ప్రధానమైన ప్రత్యేక హోదా ఊసే లేదని దీంతో నూతన పరిశ్రమలు,90 శాతం సబ్సిడీలు, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పూర్తిగా రానట్లే నని మండిపడ్డారు.రాయలసీమ,ఉత్తరాంధ్ర జిల్లాలకు సంబందించిన విభజన చట్టంలో ఉన్న హామీలు తుంగలో తొక్కినట్లేనని విమర్శించారు. జిల్లాకు 50 కోట్లు చొప్పున మూడేళ్లు మాత్రమే ఇచ్చారని రాయలసీమ,ఉత్తరాంధ్ర జిల్లాలు అభివృద్ధి చెందాలంటే ప్రతి జిల్లాకు 2 వేల కోట్ల రూపాయలు ప్యాకేజీ ఇచ్చి విభజన చట్టంలో ఉన్న హామీలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఉమ్మడి అనంతపురం జిల్లాకు సంబంధించిన సెంట్రల్ యూనివర్సిటీ,బెల్ కంపెనీలకు సరిపడా భూమి మంజూరైనా అవి వెనక్కు వెళ్ళడం వైసీపీ ప్రభుత్వ చేతకానితనమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాకు రావాల్సిన అనేక పరిశ్రమలు వెనక్కు వెళ్ళడానికి సీఎం జగన్ కారకుడని విమర్శించారు. మాట తప్పను మడమ తిప్పనని గొప్పలు చెప్పుకునే సీఎం జగన్మోహన్ రెడ్డి ఏఒక్కటీ సాధించలేకపోయాడని దుమ్మెత్తిపోశారు.కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వాలను చిత్తు చిత్తుగా ఓడించేందుకు ప్రజలందరూ చైతన్య వంతులు కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు నారాయణ స్వామి, మల్లికార్జున, కార్యవర్గ సభ్యులు రాజా రెడ్డి, కేశవరెడ్డి, శ్రీరాములు, రాజేష్ గౌడ్, సిపిఐ నగర కార్యదర్శి అల్లిపీర, ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు పాల్గొన్నారు.

## కామ్రేడ్ శ్రీనివాస్ చౌదరి ఆశయాలను కొనసాగిస్తాం

**– 39వర్ధంతి సభలో ఏఐఎస్ఎఫ్ నాయకులు**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: నగరంలో ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ప్రధాన గేటు ముందు కామ్రేడ్ శ్రీనివాస్ చౌదరి 39వ వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ దివాకర్ రెడ్డి , ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వి జాన్సన్ బాబు హాజరై శ్రీనివాస్ చౌదరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వి జాన్సన్ బాబు జిల్లా అధ్యక్షు, కార్యదర్శి రమణయ్య కుల్లాయస్వామి మాట్లాడుతూ జిల్లాలో ఈవ్ టీజింగ్ – ర్యాగింగ్ కు వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలర్పించిన కామ్రేడ్ శ్రీనివాస్ చౌదరి ఆశయాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు, జిల్లాలో విద్యార్థినిలు నేడు ధైర్యంగా కళాశాలకు వచ్చి స్వేచ్ఛగా చదువుకుంటున్నారు అంటే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కామ్రేడ్ శ్రీనివాస్ చౌదరి లాంటి నాయకులు పోరాట ఫలితమేనని అన్నారు, ఆర్ట్స్ కళాశాలలో 19 86 మధ్యకాలంలో అదే కళాశాలలో డిగ్రీ రెండో సంవత్సరం చదువుతు కళాశాలలో ఏఐఎస్ఎఫ్ నాయకుడు గా ఉన్నటువంటి కామ్రేడ్ శ్రీనివాస్ చౌదరి కళాశాల ఆవరణలో జరుగుతున్న ఈవ్ టీజింగ్ ర్యాగింగ్ కి వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలు కోల్పోయారని, అలాంటి గొప్ప నాయకుడి ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ అక్కడక్కడ ప్రస్తుత సమాజంలో విద్యార్థినిలపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి ఏఐఎస్ఎఫ్ భవిష్యత్తు కార్యాచరణ రూపొందించి ముందుకు వెళ్లాలని సూచించారు. జిల్లాలో నేటికీ ఎప్పటికీ కామ్రేడ్ శ్రీనివాస్ చౌదరి ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ఉమామహేష్, వంశి, మంజునాథ్, రారాజు, హరికృష్ణ ,విశ్వ సాయి, రాజేష్ ,వంశీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అంకెల గారడితో మోసం చేస్తున్న ఎమ్మెల్యే అనంత

**– జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంత అర్బన్ ను కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశానని ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి అంకెల గారెడి తో మోసం చేస్తున్నారు తప్ప, క్షేత్రస్థాయిలో అభివృద్ధి చేసింది ఏమీ లేదని జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కోఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత ధ్వజమెత్తారు.శుక్రవారం ఆమె మహిళలతో మాటామంతి కార్యక్రమంలో భాగంగా అనంతపురం అర్బన్ నియోజకవర్గం 9వ డివిజన్ భవాని నగర్ లో పర్యటించి ప్రజలతో మమేకమైన స్థానిక సమస్యలను తెలుసుకున్నారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఇంటింటికి వైఎస్సార్ సీపీ కార్యక్రమాన్ని 9వ డివిజన్ భవాని నగర్ నుంచి ప్రారంభించి ఈ కలనీలో ఎనలేని అభివృద్ధి చేశామని కోట్ల రూపాయలు కర్చుసేసామని మీడియా ముఖంగా అపద్ధపు మాటలు చెప్పారని కాని మేము ప్రస్తుతం ఇదే భవాని నగర్ 9వ డివిజన్ లో పర్యటిస్తుంటే ఎమ్మెల్యే చెప్పిన మాటలకు ఇక్కడ వాస్తవ పరిస్థితులకు పొంతన లేకుండా ఉందని.. ఇక్కడ స్థానిక మహిళలు మాకు రహదారులు సరిగాలేవని,మురుగు కాలువల వ్యవస్త దయనీయంగా ఉందన్నారు. ప్రజలు ఈసారి తప్పకుండా జనసేన టీడీపీ పార్టీలకు ఓటు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర ప్రధాన కార్యదర్శి పెండ్యాల చక్రపాణి,స్థానిక డివిజన్ నాయకులు మంజునాథ్, భవాని సాయి,వీర మహిళలు కళ్యాణి, సుమలత, గరులక్ష్మి, సరోజమ్మా, సానియా,చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళుతున్న ఎంపీడీవో ను సన్మానించిన వైసీపీ నాయకులు

లేపాక్షి మేజర్ న్యూస్ : మండలం గత కొన్ని సంవత్సరాలు నుండి మండల అభివృద్ధి కోసం సేవలు అందించిన ఎంపీడీఓ నరసింహా నాయుడు లేపాక్షి నుండి వేరే ప్రాంతానికి వెళుతున్న సందర్భంగా మండల వైసీపీ నాయకులు ,ప్రజాప్రతినిధులు పూలమాలలతో శాలువాలతో సత్కరించి ఘనంగా వీడ్కోలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ అంజినరెడ్డి , నాయకులు బోర్ల అంజిన రెడ్డి, సయ్యద్ నిసార్ అహ్మద్, మైనారిటీ సెల్ అధ్యక్షులు ఇర్ఫాన్ , శ్యాం ప్రసాద్ రెడ్డి, పవన్, జనార్ధన్, మురళి రెడ్డి,మంజు పాల్గొన్నారు.



## సేవాలాల్ మహారాజ్ జయంతి మహోత్సవాలు విజయవంతం చేయాలి

**– టీటీడీ బోర్డు మెంబర్ అశ్వర్థ నాయక్**

**– చలో సేవాగడ్ పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్**



అనంతపురం, మేజర్ న్యూస్ : శ్రీ సేవాలాల్ మహారాజ్ వారి జయంతి మహోత్సవాలను విజయవంతం చేయాలని తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యుడు అశ్వత్థ నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ వారి 285వ జయంతి మహోత్సవాల సందర్భంగా చలో సేవాగడ్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, టీటీడీ బోర్డు సభ్యుడు మాట్లాడుతూ గుత్తి మండలంలోని చెర్లోపల్లి పంచాయతీ సేవాగడ్ లో ఈనెల 13వ తేదీ నుంచి మూడు రోజుల పాటు నిర్వహించే సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ వారి జయంతి మహోత్సవాలను ఎలాంటి ఇబ్బంది లేకుండా విజయవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలన్నారు. అశ్వర్థ నాయక్ మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ అని తెలిపారు. యావత్ ప్రపంచానికి ఆయన దేవుడని తెలిపారు. ఉత్సవ వేడుకలలో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ఆయన భక్తులు హాజరవుతారని తెలియజేశారు. జిల్లాలో ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ప్రత్యేక ప్రణాళికలను ఏర్పాటు చేసి వాటి ద్వారా విజయవంతం చేస్తున్నామన్నారు. గత కొన్నేళ్లుగా ఉత్సవాలను ఆనవాయితీగా నిర్వహించి స్వామి వారిని ప్రత్యేక దర్శనం చేసుకునేందుకు ట్రస్ట్ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని ఆయన వెల్లడించారు. ఈ ఉత్సవాలను పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, సేవాగడ్ ట్రస్ట్ ఉపాధ్యక్షుడు కేశవ నాయక్, సేవాగడ్ ట్రస్ట్ ట్రెజరర్ బాల నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## బిసిల ఐక్యతతో చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకుందాం..

**– రాష్ట్ర వక్కలిగా కన్వీనర్ వి.ఎం పాండురంగప్ప**



రొళ్ల, మేజర్ న్యూస్ : రానున్న ఎన్నికల్లో బిసిల ఐక్యత తో చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకొందామని రాష్ట్ర వక్కలిగా కన్వీనర్ వి.ఎం పాండురంగప్ప పిలుపునిచ్చారు.తెలుగుదేశం పార్టీ ఆదేశం మేరకు శుక్రవారం లేపాక్షి చిలమత్తూరు మండలాల్లో జయహో బీసీ సదస్సు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి పార్లమెంట్ నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు రంగయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కుంచిటిగా ఒక్కలిగా సాధికార సమితి అధ్యక్షులు వి ఎ%శీ% పాండురంగప్ప వడ్డే వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కుంచుటిగా ఒక్కలిగా సాధికార సమితి అధ్యక్షులు వి ఎ%శీ% పాండురంగప్ప మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించి ఆనాడు బీసీలను గుర్తించి 24 శాతం రిజర్వేషన్ తో బీసీలకు రాజ్యాధికారం కల్పించి తదనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో 24 శాతం ఉన్న విజయర్వేషన్ ని 34 శాతానికి పెంచి అనేక బిసి కార్పొరేషన్ ఏర్పాటు చేసి బీసీలకు సబ్సిడీతో కూడిన రుణాలు కుల వృత్తుల వారికి అనేక విధాలుగా తోడ్పాటు అందించిన పార్టీ తెలుగుదేశం ఆనాటి తెలుగుదేశం పార్టీ హాయంలో బీసీల వారి కోసం అనేక పనిముట్లును చంద్రబాబు నాయుడు మంజూరు చేసారన్నారు. ముఖ్యమంత్రి బీసీలు ఎస్సీలు అని చెప్పుకొని ఈ ముఖ్యమంత్రి గత ఐదు సంవత్సర కాలంలో 56 కార్పొరేషన్ ఏర్పాటు చేసి బీసీలకు పేరు చెప్పుకొని కొన్ని వేల కోట్ల రూపాయలు ఇతర పతాకాలకు మళ్లించి బీసీలకు ఒక్క రూపాయి ఇచ్చిన దాఖలాలు లేదన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా గత ఐదు సంవత్సర కాలంలో 74 మంది బీసీ నాయకుల్ని కార్యకర్తలు చంపి 2 6 5 0 మంది బీసీ నాయకుల్ని కార్యకర్తలను జైలుకు పంపించి బీసీ బీసీ నాయకులను అణగదొక్కె కార్యక్రమం భాగంగానే ఈ సైకో ముఖ్యమంత్రి ప్రభుత్వం పని చేస్తుందని అందువల్ల ఈ సైకో ముఖ్యమంత్రి ఇంటికి పంపే వరకు బీసీ కులాల అందరూ ఏకతాటిపై వచ్చి 175 నియోజకవర్గంలోని ప్రతి ఒక్క ఎమ్మెల్యేని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సందర్భంగా ఆయన తెలిపారు.

## వృత్తిలో నిబద్ధత కలిగిన వ్యక్తి సుధాకర్ బాబు

**– డిప్యూటీ మేయర్ కోగటం విజయ భాస్కర్ రెడ్డి**



అనంతపురం క్రైం , మేజర్ న్యూస్, వృత్తి నందు నిబద్ధత, సామాజిక స్పృహ కలిగిన వ్యక్తి ఈ ఈ, ఏ పి ఎస్ పి డి సి ఎల్ కోమలపాటి సుధాకర్ బాబు అని డిప్యూటీ మేయర్ కోగటం భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పి టి సి స్టేడియం వాకర్స్ అసోసియేషన్ పి టీ సి స్టేడియం నందు వాకర్స్ సభ్యులు మరియు ఆత్మీయ మిత్రులు పదవి విరమణ సందర్భంగా ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్కేయూ మాజీ రిజిస్టర్ సుధాకర్ బాబు అధ్యక్షత వహించగా ముఖ్య అతిధిగా డిప్యూటీ మేయర్ శ్రీ కోగటం విజయభాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖరరెడ్డి ముఖ్య వక్తగా వ్యవహరినించి సభ్యులు మాజీ ఏపీపీ నాగలింగం, ఆర్ ఐ ఓ రమణ, ఏపీజీబీ మేనేజర్ అశ్వార్తు, మాజీ టౌన్ బ్యాంక్ మేనేజర్ లోకనాథ్, మాజీ టౌన్ బ్యాంక్ మేనేజర్ రాయల్ మురళి మోహన్, రిలాక్స్ నాగరాజు వైస్సార్ నాయకులు, రాజు, కృష్ణమోహన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పోట్ల రవి, సీనియర్ కాంట్రాక్టర్ కే వెంకట సాయికుమార్, ఇందిరా ప్రియదర్శిని హోటల్ ధనుంజయ బాబు తదితరులు సుధాకర్ బాబు విధి నిర్వహనలో తన బాధ్యతలు నిర్వహిస్తూ సామాజిక సేవ భాగంలో పి టి సి స్టేడియం నిర్వహణలో సభ్యులకు వాకింగ్ కి సౌకర్యాలు కల్పించడంలో , ఆఫీసర్స్ క్లబ్ నందు గత ఆరు సంవత్సరాలుగా ప్రతిరోజు అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించేవారు అన్నారు. పదవి విరమణ అనేది వయసుకు సంబంధించిందే కానీ మనసుకు కాదని తను మరింత సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకుంటూ అందరి వాడిలా ఉండాలని కోరుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## సిపిఐ నూతన కమిటీ ఎంపిక

శింగనమల మేజర్ న్యూస్ : శింగనమల మండల పరిధిలోని తరిమెల కల్లుమడిలో శుక్రవారం సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి నారాయణస్వామి ఆధ్వర్యంలో గ్రామ కమిటీలు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో సిపి ఐ ని బలోపేతం చేసేందుకు నూతన శాఖలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. పార్టీకి శాఖలు



పట్టుకొమ్మలు లాంటివని వాటి ద్వారా పార్టీ బలోపేతం అవుతుంది నీ తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం మండల కార్యదర్శి నేసే మధు, సిపిఐ సీనియర్ నాయకులు దుబ్బన్న ,దైవత్వం, రామ సుబ్బారెడ్డి ,మసూద్ వలి, ఆచారి సుంకన్న, శాఖ సభ్యులు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ.. భవిష్యత్తు గ్యారంటీ



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: రాష్ట్రంలోని అన్ని వర్గాల సమగ్ర అభి వృద్ధి, రాష్ట్రం పురోభి వృద్ధి ధ్యేయంగా టిడిపి అధినేత చంద్ర బాబు నాయకత్వం లోని బాబు షూరిటీ.. భవిష్యత్తు గ్యారెంటీ పథకం ద్వారా పలు సంక్షేమ హామీల పై మల్లేపల్లి పంచాయ తీలో తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రజ లకు వివరించారు. శుక్రవారం మండల పరిధిలోని ఆకుతోట పల్లి ,గుట్టకిందపల్లి గ్రామాలలో నిర్వహిం చిన బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో మండల కన్వీనర్ కరణం ప్రభా కర్, టిడిపి నాయకులు పాల్గొన్నారు. ప్రస్తుత వైకాపా పాలనలో రాష్ట్ర ప్రజలు ఎదు ర్కొంటున్న సమస్య లను అవినీతి, అక్రమా లను ప్రజలకు వివరిం చారు. నవ్యాంధ్ర లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో దేశంలోనే ప్రథమ స్థానంలో అభి వృద్ధి దిశగా వెళుతున్న ఆంధ్రప్రదేశ్ ప్రస్తుతం అన్ని రాష్ట్రాల కన్నా అభివృద్ధిలో వెనుక బడి ఉందన్నారు. అన్ని రంగాలలో వెనుక బడిన రాష్ట్ర సమగ్ర అభివృద్ధి ప్రజాసంక్షేమ పాలన తెలుగుదేశం పార్టీతోనో సాధ్యమని, రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి అండగా నిలవాలని కోరారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర రైతు కార్యదర్శి రమేష్ బాబు, అశ్వత్ రెడ్డి, సూర్య శేఖర రాజు, ఆనంద్, కరుణాకర్, గోపాల్ రెడ్డి, పీరా, తు మ్మల సూరి, చలమ య్య, సిరగారిపల్లిరవి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేసి, పిఎఫ్ ,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని జిల్లా లేబర్ అధికారిని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర కుమార్ విద్యుత్ స్ట్రగుల్ కమిటీ నాయకులతో కలిసి కలిసి శుక్రవారం మంచి పత్రం అందజేశారు. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళనను అభద్రతాభావాన్ని కలిగిస్తున్నాయని ఒకే సంస్థలో రెండు రకమైన సర్వీస్ రెగ్యులేషన్స్ తీసుకురావడం విద్యుత్ ఉద్యోగులకు తీవ్ర నష్టం కలిగించే అంశం అని విద్యుత్ ఉద్యోగులు ఆందోళన లో ఉద్యోగులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ పంపిణీ కంపెనీలలో కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ కార్మికులకు వేతనాలు తగ్గించి చెల్లిస్తున్నారని, ట్రాన్స్కో జెన్కో లతో సమానంగా చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈనెల 5వ తేదీ అన్ని జిల్లా కలెక్టర్లకు వినతి పత్రం సమర్పిస్తామని అన్ని జిల్లా కేంద్రాలలో సర్కిల్ ఆఫీసుల వద్ద 8వ తేదీన ధర్నా నిర్వహిస్తామని, 12వ తేది నుండి విజయవాడలో నిరాహార దీక్షలు చేపడతామని తెలియజేశారు. స్ట్రగుల్ కమిటీ చేస్తున్న ఉద్యమాలకు విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోయునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎస్ నబి రసూల్ ,ప్రధాన కార్యదర్శి టీ మారుతి కుమార్,యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సి మధు, కే. చెన్నకేశవ, స్టోర్ హమాలీ యూనియన్ ఎం, రఫీ, ఎస్ఎం. రఫీ, ఎం.కృష్ణారెడ్డి, జే. హాజీబాషా తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలి..

**– జిల్లా బిసి సంక్షేమ శాఖ డిడి కుష్బూ కొఠారి**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : బీసీ సంక్షేమ వసతి గృహాలలో వసతి పొందుతూ పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ ఏడాది ఫలితాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రతి వార్డెన్ కృషి చేయాలని జిల్లా బీసీ సంక్షేమ శాఖ డిడి కుష్బూ కొఠారి పిలుపునిచ్చారు. శుక్రవారం నగరంలోని శింగనమల బి.సి. కళాశాల బాలికల వసతి గృహంలో వార్డెన్ లతో ఆమె సమావేశం నిర్వహించారు. సమావేశంలో డిడి కుష్బూ కొఠారి మాట్లాడుతూ సంవత్సరంలో 2023బి 24 విద్యా సంవత్సరానికి బీసీ వసతి గృహాలలో 10 వ తరగతి చదువుతూ సి గ్రేడ్ లో ఉన్న విద్యార్థులను ట్యూటర్లు, వసతిగృహ సంక్షేమాధికారి దత్తత తీసుకొని వారిపై ప్రత్యక శ్రద్ద వహించి ఏ గ్రేడ్ కు వచ్చేలా కృషి చేయాలన్నారు. కళాశాల వసతిగృహ సంక్షేమాధికారులకు కూడా ఇంటర్మీడియట్ విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ద వహించి వంద ఉత్తీర్ణత కు కృషి చేయాలని సూచించారు. 10 వ తరగతి, ఇంటర్మీడియట్లో ఉత్తీర్ణత సాధించిన వసతిగృహ విద్యార్థులు తదుపరి ఏ ఏ కోర్సులలో చేరుతున్నారానే విషయం పై ప్రత్యక శ్రద్ద వహించి తెలుసుకోవాలని డిడి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ బి సి డబ్ల్యూ వొలు, వార్డెన్లు, సిబ్బంది పాల్గొన్నారు.







## ఇద్దరు వ్యక్తుల ఆత్మహత్యాయత్నం..

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం నగర పరిధిలో ఇద్దరు వ్యక్తులు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. టీవీ టవర్కు చెందిన మర్రి స్వామి అనే వ్యక్తి తన భార్యతో కొట్లాడి మనస్థాపం చెంది గాజు సీసాతో గొంతు కోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. నగర శివారులోని రాజీవ్ కాలానికి చెందిన రవి అనే వ్యక్తి తన భార్యతో ఘర్షణ కు పాల్పడి బ్లేడుతో గొంతు కోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. తీవ్ర రక్తస్రావంతో ఉన్న వారిని గమనించిన స్థానికులు హుటాహుటిన అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## కాలవ పర్యటనను జయప్రదం చేయండి



రాయదుర్గం టౌన్ న్యూస్ : రాయదుర్గం నియోజకవర్గం తెదేపా ఇంచార్జ్, మాజీ మంత్రి, పొలిట్ బ్యూరో సభ్యులు, అనంత పార్లమెంట్ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు పర్యటనను తెదేపాశ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మండల తెదేపా కన్వీనర్ హనుమంత్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఉదయం డి. హీరేహాళ్ మండలం ఓబులాపురం గ్రామంలో "మన కోసం మన శీనన్న" కార్యక్రమానికి హాజరవుతున్నట్టు ఆయన తెలిపారు. ముందుగా ఓబులాపురం చెక్ పోస్ట్ నుండి ఓబులాపురం దాకా నిర్వహించనున్న బైక్ ర్యాలీలో తెదేపా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కాలవ ముఖ్య అతిథిగా పాల్గొంటున్న ఈ కార్యక్రమంలో ఓబులాపురం గ్రామానికి చెందిన150 వైసిపి కుటుంబాలు వైకాపాను వీడి తెదేపాలో చేరనున్నట్లు ఆయన తెలిపారు.

## మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన వైసిపి నాయకులు



లేపాక్షి మేజర్ న్యూస్: రాష్ట్రమంత్రి, రాయలసీమ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి మడకశిర పర్యట నలో భాగంగా పుంగనూరు నుండి మడకశిర వెళుతుండగా లేపాక్షి మండలం లోని చోళ సముద్రం టోల్ ప్లాజా దగ్గర హిందూపురం నియోజకవర్గం వైసీపీ నాయకులు కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్చా లతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రికి లేపాక్షి మండల వైయస్సార్సీపి కన్వీనర్ నారాయణస్వామి మండలంలోని అభివృద్ధి పనుల గురించి ఆయనకు వివరిం చారు. ఈ విషయంపై మంత్రి సానుకూలంగా స్పందించి హిందూపురం అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని ఎల్లవేళలా అందుబాటులో ఉండి హిందూపురంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించి వైసిపి జెండా ఎగరవేయడమే లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ గని, లేపాక్షి సర్పంచ్ ఆదినారాయణ వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఘర్షణలు వీడండి - రూరల్ డీఎస్పీ

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్:- గ్రామాల్లో శాంతిభద్రతలకు యుగాంతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రూరల్ డి.ఎస్.పి వెంకట శివారెడ్డి హెచ్చరించారు. త్వరలో ఎన్నికల నేపథ్యంలో ఫ్యాక్షన్, రాజకీయ కుట్రలకు దూరంగా ఉండాలని, చట్టాన్ని ఎవరో చేతుల్లోకి తీసుకోకుండా ఉండాలన్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపుల పై ప్రత్యేకంగా ఉంచాలని సిబ్బందిని సూచించారు. విలేజ్ కానిస్టేబుల్ ఎప్పటికప్పుడు సమాచారం చేరవేయాలని అశాంతికి తావు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ వెంకటేశ్వర్లు సిబ్బంది పాల్గొన్నారు.



### బదిలీపై వెళ్తున్న పోలీసు అధికారుల, పదవీ విరమణ చేసిన

# అధికారుల సేవలు ప్రశంసనీయం..

**- జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్**

**- ఆత్మీయ వీడ్కోలు సభ**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : బదిలీపై వెళ్తున్న పదవీ విరమణ చేసిన అధికారుల సేవలు ప్రశంసనీయమని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ అభిప్రాయపడ్డారు. జిల్లా నుండీ ఒక ఏ.ఆర్ అదనపు ఎస్పీ, ఇద్దరు డీఎస్పీలు, నలుగురు ఆర్ ఎస్ ఐ లు బదిలీ కాగా... డీపిఓ సూపరింటెండెంటు, గుంతకల్లు ఒన్ టౌన్ ఏఎస్సై పదవీ విరమణ చేశారు. స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించి వీరందరికీ జిల్లా ఎస్పీ చేతుల మీదుగా సన్మానం చేశారు. ఈసందర్భంగా ఎస్పీ గారు మాట్లాడారు. జిల్లా నుండీ ఇతర జిల్లాలకు వెళ్తున్న ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఏ.హనుమంతు, గుంతకల్లు డీఎస్పీ యు.నరసింగప్ప, అనంతపురం డీఎస్పీ జి.ప్రసాద్ రెడ్డి, ఆర్ ఎస్ ఐ లు చాలా బాగా పని చేశారన్నారు. జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం, జిల్లాకు వచ్చిన ప్రముఖుల పర్యటన బందోబస్తు, ఇలా కీలక సమయాలలో విజయవంతంగా విధులు చేపట్టారని గుర్తు చేశారు. అదేవిధంగా పదవీ విరమణ పొందిన సూపరింటెండెంట్ శ్రీనివాసులు మంచి సేవలు అందించారన్నారు. మనం చేసే పని కావచ్చు లేదా విధులు కావచ్చు ప్రజల అభిప్రాయమే పోలీసులకు ప్రామాణికమన్నారు. ప్రజలకు సేవలు అందించడం వారితో మమేకమై చట్టబద్ధంగా ముందుకెళ్లడం ముఖ్యమన్నారు. బదిలీపై జిల్లా నుండీ ఇతర జిల్లాలకు వెళ్తున్న పోలీసు అధికారులకు మరియు పదవీ విరమణ చేసిన



సిబ్బందిని పూలమాలలు వేసి శాలువాలతో ఎస్పీ గారు సత్కరించారు. మెమొంటోలు అందజేశారు.

**బదిలీపై జిల్లా నుండీ ఇతర జిల్లాలకు వెళ్తున్న పోలీసు అధికారులు**

1) ఎ.హనుమంతు, ఏ.ఆర్ అదనపు ఎస్పీ, అనంతపురం, 2) జి.ప్రసాదరెడ్డి, ఎస్డీపీఓ, అనంతపురం, 3) యు.నరసింగప్ప, ఎస్డీపీఓ, గుంతకల్లు 4) ప్రవీణ్ కుమార్, ఆర్ ఎస్ ఐ , అనంతపురం, 5) మగ్బుల్, ఆర్ ఎస్ ఐ , అనంతపురం, 6) బాలాజీ నాయక్, ఆర్ ఎస్ ఐ , అనంతపురం, 7) ముస్తఫా, ఆర్ ఎస్ ఐ , అనంతపురం

**పదవీ విరమణ చేసిన ఉద్యోగులు**

1) కే శ్రీనివాసులు, సూపరింటెండెంట్, డిపిఓ, అనంతపురం , 2) శ్రీనివాసులు, ఏఎస్సై, గుంతకల్లు ఒన్ టౌన్

ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఆర్ విజయ భాస్కర్ రెడ్డి, జి.రామకృష్ణ, ఎ.హనుమంతు(ఏ.ఆర్), డీఎస్పీలు యు.నరసింగప్ప, జి.ప్రసాదరెడ్డి, బి.శ్రీనివాసులు, సీఎం గంగయ్య, బి.వి.శివారెడ్డి, జి.మునిరాజ ( ఏ.ఆర్), ఎస్బీ సి.ఐ లు జాకీర్ హుస్సేన్, ఇందిర, పిసిఆర్ సి.ఐ దేవానంద్, ఆర్.ఐ లు హరికృష్ణ, డిపిఓ ఎ.ఒ శంకర్, రాముడు, ఎస్పీ సీసీ ఆంజనేయ ప్రసాద్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్‌నాథ్, సుధాకర్‌రెడ్డి, గాండ్ల హరినాథ్, తేజ్ పాల్, శివప్రసాద్, ఆర్ఎస్ఐలు బాలాజీ నాయక్, ప్రవీణ్ కుమార్,మగ్బుల్, రమేష్ నాయక్, ముస్తఫా, ఏ.ఆర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మడకశిరలో వైకాపా బావుటా ఎగరవేయాలి

**- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి**



మడకశిర మేజర్ న్యూస్ : రానున్న ఎన్నికల్లో మడకశిర లో ఈరలకప్పను భారీ మెజారిటీతో గెలిపించి తిరిగి వైఎస్ జగన్ ను ముఖ్యమంత్రిని చేయాలి అని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. మడకశిర లో జరిగిన వైకాపా సమన్వయ సమావేశం లో మంత్రి పెద్ద రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గెలిచినప్పటి నుంచి ప్రజల సంక్షేమాన్ని ఆకాంక్షించి అనేక సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే చెందుతుందని ఆయన పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు మరోమారు ప్రజల్ని వంచించడానికి మీ ముందుకు వస్తున్నాడని రైతులకు కార్లు మహిళలకు బంగారు అంటూ మీ ముందుకు వస్తాడని అలాంటి వారి పట్ల మీరు జాగ్రత్తగా ఉండాలని గతంలో చంద్రబాబు నాయుడు జన్మభూమి కమిటీ పేరున కార్యకర్తలకు మాత్రమే ఇచ్చి ప్రజల్ని వంచిచినవాడని ఆయన పేర్కొన్నారు .అతను అనేక పార్టీలతో అనుబంధాలు పెట్టుకుని సిద్ధాంతాలను తుంగలోకి తొక్కే వ్యక్తి అని ఆయన పేర్కొన్నారు. కానీ జగన్మోహన్ రెడ్డి ప్రజల్ని స్టార్ క్యాంపెయినర్లు అని జగన్ నిత్యం వళ్ళే వేస్తార న్నారు .రాష్ట్ర లో ప్రతి మండలం కు వందల కోట్ల రూపాయలు పథకాలు ద్వారా లబ్ది జరిగిందన్నారు. ప్రజలు మా దృష్టికి ఏ సమస్యలు తీసుకొచ్చినా వంటే పరిషరిస్తాం. హంద్రీనీవా పూర్తి చేసి వీలైనంత త్వరగా అన్ని ప్రాంతాలకు నీరు అందిస్తాం అనే హామీ ఇచ్చారు. సిఎం శ్రీ వైఎస్ జగన్ ఉపాధి హామీ దిన కూలి అయిన ఈరలక్కప్ప కు మడకశిర టికెట్ ఇచ్చారాని చెప్పారు. ఇలాంటి ధైర్యం చంద్రబాబు నాయుడు చేయగలడా అని ప్రశ్నించారు. 99.5 శాతం ఎన్నికల హామీలు అమలు చేసిన ప్రభుత్వం శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దే అని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఏర్పాటు చేసిన సమావేశాలు కావడం పట్ల మంత్రి వర్షం వ్యక్తం చేశారు. దేశంలోఉన్నముఖ్యమంత్రితో శ్రీ వైఎస్ జగన్ మొదటి స్థానం లో ఉన్నారు.రానున్న ఎన్నికల్లో భారీ విజయం తో శ్రీ వైఎస్ జగన్ మరోసారి ముఖ్యమంత్రి అవుతారు అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కర్తఈరలక్కప్ప, ఎంపీ అభ్యర్థి శాంతమ్మ, పార్టీ పరిశీలకులు పోకల అశోక్ బాబు,మాజీ మంత్రి నర్సే గౌడ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవి శేఖర్ రెడ్డి,,రాష్ట్ర కుంచి టిగ వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ డాక్టరు నళిని రంగే గౌడ్,లు జడ్పిటిసిలునరసింహామూర్తి, అనంతరాజు, రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అబ్దల్ ఘని, జిల్లా పరిషత్ ఛైర్మెన్ గిరిజమ్మ, కన్వీనర్ పుట్టకామప్ప,రాష్ట్ర డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిపై దాడి..

**- నగరంలోని పాతూరులో ఘటన గ్యాస్ సిలిండర్‌తో దాడి చేసిన ముగ్గురు**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని పాతూరు లో వ్యక్తిపై గ్యాస్ సిలిండర్ తో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన శుక్రవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. పాతూరులో గ్యాస్ స్టవ్ ల రిపేరింగ్ చేసుకుంటూ జీవనం సాగిస్తున్న మొహమ్మద్ షఫీ అనే వ్యక్తిపై నగరానికి చెందిన నౌషాద్ అతని కుమారులు ఇమ్రాన్ ఇర్ఫాన్‌లు దాడి చేసి గాయపరిచినట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్యాస్ స్టవ్ రిపేర్ కోసం వచ్చిన వారు తనపై ఒక్కసారిగా దాడికి పాల్పడినట్లు ఆయన కన్నీరు మున్నీరుగా విలపించాడు. ఈ దాడిలో బాధితుని తలకు తీవ్ర గాయం కావడంతో అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.